RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :71 || హైదరాబాద్ || శుక్రవారం, మార్చి 28, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

- నేను కక్ష్య సాదింపు దిగితే... కేసీఆర్ కుటుంబం జైలులో ఉండేది
- నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్
- 500 ఫైన్ వేసే డ్రోన్ కేసులో నన్ను చర్లపల్లి జైలులో వేశారు.
- నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండే డిటెన్షన్ సెల్‌లో నన్ను వేశారు
- నేను పడుకోకుండా రాత్రి కూడా లైట్లు వేసే వారు.
- 16 రోజులు నిద్రపోకుండా చేశారు
- నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అద్వకేట్లను తీసుకొచ్చారు.
- జైలు నుంచి ఫంక్షన్ హాల్‌కు వచ్చి...మళ్ళీ జైలుకు పోయా.
- నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే... కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు.. గురువారం మధ్యాహ్నం సెషన్‌లో తొలుత కేటీఆర్ ప్రసంగించగా.. ఆ ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాంలో నాపై కేసు పెట్టారు. అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పంపారు. నన్ను జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండే డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్లు లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. .. చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్‌లను



## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

- అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి
- ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉంది
- అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్, రెండో ముద్దాయి కాంగ్రెస్
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, -

## ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి



- అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు
- పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది
- బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది

హైదరాబాద్

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## భూముల వేలాన్ని ఆపేయాలి

- భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ..
- పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ, అప్పుల కోసమో వేలం వేయొద్దు
- పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు
- అందుకోసం ఈ 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుంది



ఢిల్లీ

తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తాజాగా లేఖ రాశారు. ఈ లేఖలో ప్రభుత్వ భూముల అమ్మకం గురించి ముఖ్యంగా ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లాలోని 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలో.. 'ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి



## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# కేసుల ఉచ్చులో మాజీలు

- బీఆర్ఎస్‌లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు
- పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్ట్ తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు
- ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు
- ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.



హైదరాబాద్

కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని -



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

# సంపాదకీయం

## నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం

దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాబ్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది. దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది. ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం.

బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే.

# మెట్రో నగరాల్లో పెరుగుతున్న "సహజీవన పిజీ కల్చర్"



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఢిల్లీ, ముంబాయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి మెట్రో నగరాల్లో ఇప్పటికే "సహజీవన సంసారాలు(లివిన్ రిలేషన్‌షిప్)", "డేటింగ్ కల్చర్స్", "సిచువేషన్‌షిప్ రిలేషన్స్" లాంటి పాశ్చాత్య పోకడలు పెరిగిపోవడం చూసన్నా నిన్నటి తరం ఆశ్చర్యపడితున్నది, తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నది. మహానగరాల్లో విద్యార్థినీవిద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువత జనాభా దినదినం పెరగడం జరుగుతోంది. డిజిటల్ యుగపు యువత జీవనశైలిపై పాశ్చాత్య దేశాల ప్రభావం క్రమంగా పెరుగుతున్న వేళ నేడు మెట్రో నగరాల్లో మరో అంకానికి తెరలేస్తున్నది. దీనినే ఆధునిక పరిభాషలో "కో-లివింగ్ పిజీ (పేయింగ్ గెస్ట్) కల్చర్" అని పిలుస్తున్నాం. మహానగరాల్లో స్టూడెంట్స్, యువ ఉద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడంతో గృహ వనరులు, హాస్టల్ వసతులు తగ్గుతూ, మరో సంస్కృతికి తెర లేస్తున్నది. యువత అభిరుచులకు అనుగుణంగా "సహజీవన పేయింగ్ గెస్ట్ (లేదా నగదు చెల్లించే అతిథి)" లేదా "కో-లివింగ్ పిజీ రూమ్"లు నేడు పుట్టుకురావడం చూస్తున్నాం.

**సహజీవన పిజీ గదుల సదుపాయం:**

మహానగరాల్లో చదువుతున్న లేదా ఉద్యోగాలు చేస్తున్న 20 నుంచి 30 ఏండ్ల వయస్సు కలిగిన యువతీయువకులు పూర్తి స్వేచ్ఛను, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాలను గడపడం లాంటి విషయాలు పరిగణనలోకి తీసుకుని మహానగర భవన యాజమాన్యాలు లేదా వ్యాపారవేత్తలు లేదా ఔత్సాహికులు సహజీవన పిజీ గదులను నడపడం, వాటికి క్రమంగా ఆదరణ పెరగడం జరుగుతున్నది. ఒక్కొక్కరికీ తమకు ఇష్టమైన వారితో ఒకే రూంలో కొన్ని నెలలు లేదా ఏండ్లు తమ జీవితాలను గడపడం నేటి కల్చర్ అయిపోయింది. ఇలాంటి సహజీవన పిజీ అకామడేషన్ లాంటి విలాసవంతమైన సదుపాయాలతో గృహ వసతులు అందుబాటులోకి రావడం, వీటికి యువత నెలకు ?20,000 నుంచి ?45,000 వరకు కిరాయి చెల్లించడం జరుగుతున్నది.

**వల్గర్‌గా మారుతున్న కో-లివింగ్ పిజీ కల్చర్:**

మంచి సదుపాయాలు కలిగిన ఒకే రూంలో ఇద్దరు యువకులు లేదా ఇద్దరు యువతులు లేదా వివాహం కాని ఒక యువకుడు ఒక యువతి ఒకే గదిలో సహజీవన పిజీ సౌకర్యాలను పొందడం చూస్తున్నాం. ఇలాంటి కో-లివింగ్ పిజీ గదుల్లో అసాంఘిక కార్యకలాపాలకు కూడా ఆస్కారం ఉండడం, కొన్ని సందర్భాల్లో పోలీసుల దీవెనలు కూడా అందడం, మరి కొన్ని సందర్భాల్లో అవసరమైన యువకులకు "అమ్మాయిలను ఏర్పాటు చేయడం (అరేంజ్ ఏ గర్ల్)" లాంటి వసతులు కూడా ఇలాంటి గదుల్లో జరుగుతున్నానే వార్తలు వింటున్నాం. సహజీవన పిజీ గదుల్లో ఉచిత వైఫై, టివీ, వాషింగ్ మెషీన్, ఫ్రిజ్ లాంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధిక మొత్తంలో డబ్బు లాగడం జరుగుతోంది. కరోనా కాలం నుంచి పెరిగిన ఇలాంటి సంస్కృతులతో తల్లిదండ్రులకు దూరంగా యువత విచ్చలవిడిగా, అపరిమిత స్వేచ్ఛతో పెళ్లి ముందే ఆడ మగ కలిసి ఒకే గదిని పంచుకోవడం, అన్ని రకాల అనుభవాలను పొందడం సాధారణంగానే జరుగుతోంది.

కో-లివింగ్ పిజీ కల్చర్ ద్వారా ఎక్కువ కాలం పాటు యువత ఒకే గదిలో సహజీవనం చేస్తూ తమ తమ పనులను చేసుకుంటూ, హద్దులు లేని పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. నేటి యువత పెళ్లికి ముందే అన్ని అనుభవాలను రుచి చూడడానికి పరుగులు పెడుతూ భారతీయ సంస్కృతి, సంస్కారం, శీలం లాంటి పదాలను పరిహాసం చేయడం ఆక్షేపణీయం. ఇలాంటి విపరీత ధోరణి పెరగడంతో రానున్న రోజుల్లో యువత మరే విచిత్ర ప్రపంచంలోకి అడుగుపట్టనున్నారో అంటూ నిన్నటి తరం పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై


దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు. పట్టు కేశవపిళ్లే తమిళనాడు లోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటాచలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఇతని విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవపిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లె"గా పిలువ సాగారు. 1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఈ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి,



దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. ఆ శిలాఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. "%ఎవతీవ శ్రీఅవ్‌ష్ట్రవ తీవఖుఅఅం శీట +శీశీశ్రీఖుజూఖుశ్రీఅవఅ ఖుఎజూఖుఅఖు, ష్ట్రవ +ఛ్‌వ నెవవజూవతీ, ఎష్ట్రశీ ఎష్ట్రఅశ్రీవ నవటవఅనఅఅస్త్ర్ షశీ నఅఅనబ ఙశీఎవఅ ఖస్త్రుఖుఅఅర్ ఖ జూఖుతీఎ శీట జుబతీశీజూఖుఅ ంశీశ్రీనఅవతీం అఖుతీ్‌ష్ట్రవ +బఖునెఖుశ్రీ తీవర్ ఖుఎజూ ఖుం ంష్ట్రశీ ఎఎ శీఅవ శీట్‌ష్ట్రవఎ శీఅ రాఖ్షీశీఎవతీ 4, 1893. నవ నఅవన ష్ట్రవతీవ శీఅ రాఖ్షీశీఎవతీ 5. ఝఅంవన ఎఎ జుబతీశీజూఖుఅ ఖఅన ×అనఅఖుఅ ఖనఎఅతీవతీం%" స్మారకచిహ్నం ఏర్పాటు, తమకు అవమాన కరమని కొందరు బ్రిటీష్ అధికారులకు తోచి, స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నం నెలకొల్పేందుకే నన్న సంగతి వ్రాసి వుండడం కారణాలతో ఏమీ చేయలేక పోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరి యైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు. హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916–17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు. కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు. కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్లాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు. కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు. ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇతడిని రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.

# వినియోగ దారుల హక్కుల పట్ల అవగాహన అవసరం

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు.. అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు..అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ- జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30





రోజులకు బదులుగా 45 రోజులుగా కాల వ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.



# పూసల్ పాడ్ లో సిసి రోడ్లు ప్రారంభం .



మరికల్ మండల మార్చి27(వుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని పూసలపాడు గ్రామంలో గురువారం సిసి రోడ్లు పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేటా కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ ప్రారంభించారు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు 12 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభించడం జరిగిందని ఇవి ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి గారి కృషితో ఈ పనులను ప్రారంభించామని ఆయన అన్నారు ఇవేగాక ఒక్క సంవత్సరంలో మరికెళ ్ళ మండలానికి వివిధ గ్రామాలకు కోట్ల కొద్ది రూపాయలు ఎమ్మెల్యే నిధుల నుండి ఎన్నో పనులు చేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమాని కి ఆర్ ఐ సుధాకర్ రెడ్డి మరియు కాంగ్రెస్ మండల నాయకులు హరీష్ పూసలపాడు కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారెడ్డి కృష్ణారెడ్డి రామాచారి జనార్దన్ రెడ్డి సత్యనారాయణ రామకృష్ణారెడ్డి జంగిడి రవి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కస్తూర్ బాగు పాఠశాలకు పైప్ లైన్ ప్రారంభం



మరికల్ మండల మార్చి27(వుదయం ప్రతినిధి): పరిధిలోని పసుపుల గ్రామంలో కస్తూరిబాగు బాలికల పాఠశాలకు మంచినీటి కోసం పైపులైన్ గురువారం కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ప్రారంభించారు విద్యార్థినులకు పాఠశాలకు మిషన్ భగీరథ నీళ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని అందుకు ఆరు లక్షల 50 వేల రూపాయలతో పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు హరీష్ కాంగ్రెస్ కార్యకర్తలు గోవర్ధన్ రామకృష్ణారెడ్డి రామకృష్ణ పెంట మీది సత్యము తో పాటు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్లె ప్రగతి బిజెపితోనే సాధ్యం- బోల్గం నరేందర్ గౌడ్



ఊర్కొండ మార్చి27(వుదయం ప్రతినిధి): ఈరోజు ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని 4వ వార్డులోని సిసి రోడ్లు పని ప్రారంభించిన మాజీ వార్డు సభ్యులు బొల్గం నరేందర్ గౌడ్మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణమ్మ కృషితో మాధారం గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర నిధులు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేసిన మాధారం గ్రామస్తులు.రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ తోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నోచుకోని సుస్థిరమైన పాలనతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రంగాల్లో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమకూర్చే విధంగా నరేంద్ర మోడీ పాలన ఉంటుంది అని నరేందర్ గౌడ్ అన్నారు....ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్దలు మహిళలు పాల్గొని హర్ష వ్యక్తం చేస్తూ ఎంపీ డికె అరుణమ్మా ధన్యవాదములు

# పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేసిన యువశక్తి యూత్ సభ్యులు



%జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పోనకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన యువశక్తి యూత్ సభ్యులు సౌండ్ సిస్టంను ఉచితంగా అందించారు. గురువారం రోజున మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం పదిహేను వేల రూపాయల విలువైన సౌండ్ సిస్టమ్ ను ప్రధానోపాధ్యాయుడు కే.రాజేశం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, శేఖర్, తిరుపతి, సురేష్, సాయి, ప్రవీణ్, ప్రణీత్ సతీష్, దయాకర్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను బకాయిలు వెంటనే చెల్లించండి

**వన్ టైం సెటిల్ మెంట్ క్రింద పన్ను పై వడ్డీ 90% మినహాయింపు**

**మున్సిపాలిటీ కమిషనర్ సైదులు**



అలంపూర్ మార్చి 27 (వుదయం ప్రతినిధి) మార్చి నెలాఖరులోగా ఇంటి పన్నులు, కుళాయి పన్ను, వాణిజ్య, వ్యాపార పన్నులు మొత్తం కట్టి పట్టణాభివృద్ధి సహకరించాలని మున్సిపాలిటీ కమీషనర్ సైదులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్ను బకాయి పై గల వడ్డీని 90% మినహాయింపు చేస్తూ జి.ఓ.ఆర్ టి. నెంబర్ 154 తేదీ 25/3/2025 ద్వారా వెసులు బాటు కల్పించింది. కావున పట్టణ ప్రజలు వెంటనే మీ బకాయి గల ఇంటి పన్నును ఆన్లైన్ లో కానీ, సంబంధిత బిల్ కలెక్టర్లకు కానీ, కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో కానీ, చెల్లించి రశీదు పొందగలరని తెలిపారు. ఈ అవకాశం ఈనెల 31 వరకు మాత్రమే ఉంటుందని కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ తెలిపారు.

# నాటకాలు ప్రజలను చైతన్యం చేస్తాయి

## నాగర్ కర్నూల్ ఏస్ఐ గోవర్ధన్

నాగర్ కర్నూల్, మార్చి 27(వుదయం ప్రతినిధి) సాహిత్యం,నాటకాలు సత్యం, ధర్మం, న్యాయం లను ప్రభోదిస్తాయని, ప్రజలను చైతన్యవంతులను చేస్తాయని నాగర్ కర్నూల్ పట్టణ ఎస్ఐ కే గోవర్ధన్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో కేసరి కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల కళాకారుల దినోత్సవ కార్యక్రమం కేసరి కళా వేదిక అధ్యక్షుడు వెంకటపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పురాణా ఇతిహాసాలు, నాటకాలు, కళలు సాహిత్యం తదితర అంశాలని మనుషులను సక్రమమైన మార్గంలో మంచి ఆలోచన భావాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. సాహిత్య సాంస్కృతిక, కళాకారులు, రంగస్థల నటులు ప్రజలు తమ విద్య ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ సమాజ అభివృద్ధికి ఆలోచనలకు ప్రతిరూపంగా ఉంటారని ఆయన కొనియాడారు. రంగస్థల నటులు గ్రామాలలో కూడా నాటకాలు విరివిగా ప్రదర్శించి ప్రదర్శించాలని,అందులో పెడతోవపడుతున్న యువతను మెల్కొనే విధంగా వుండాలని అన్నారు. కవులకు, కళాకారులకు నా పక్షాన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రంగస్థల కళాకారులు విష్ణుమూర్తి, కేశవాచారి, నాగేశ్వరరావు, సాయి బాబ గౌడ్





,రామకృష్ణ, మల్లేశం, మల్లాజీ , పరందాముల తో పాటు పలువురు కళాకారుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెలపొడుపు సాహిత్య సంస్థ గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, కవి ఎదిరేపల్లి కాశన్న సీనియర్ కళాకారులు విష్ణుమూర్తి, విజయ్, జీకే వెంకటేష్, బాస వెంకటేశ్వర్లు,, సౌభాగ్య లక్ష్మి ,జయమ్మ, సంస్థ కోశాధికారి ముచ్చర్ల దినకర్ తో పాటు వాలిబాల్ వారీయర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మీరు ఇంటి మీదకు వచ్చి అడిగే హక్కు ఉందా, ఒత్తిడి చేసే హక్కు ఉందా: మందా సైదులు

మధిర,మార్చి27(వుదయం ప్రతినిధి)మధిర మండలంలోని పలు గ్రామాలలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు వాయిదాలు చెల్లించమని ఇంటి మీదకు పదేపదే వెళ్లి నలుగురు ఐదుగురు కలిసి ఒత్తిడి చేసే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

గురువారం స్థానిక ఎంప్లాయిస్ కాలనీ నందు కొంగల జ్యోతి అను గృహిణి మధిర పట్టణంలోని ఐరిష్ ఫైనాన్స్ బ్యాంక్ నుండి గత 17 నెలల క్రితం లోన్ తీసుకున్నారు. ఇప్పటివరకు 15 వాయిదాలు చెల్లించారు. 16వ వాయిదా చెల్లించటానికి కొద్ది రోజులు టైం అడిగారు. ఒప్పుకొని ఐరెడ్ బ్యాంక్ సిబ్బంది వారి ఇంటి మీదకు వెళ్లి డబ్బులు వెంటనే చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. పదేపదే ఫోన్ కాల్స్ చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఆమె కొడుకు అయిన కొంగల దీపక్ ను మీరు చనిపోయిన పర్వాలేదు మా డబ్బులు కట్టండి అంటూ ఇబ్బంది పెడుతున్నారని, ఇంటి మీదకు వచ్చి పరువు తీస్తున్నారని సమస్య తెలుసుకొనేందుకు వెళ్లిన సిపిఎం పార్టీ బృందం ముందు తమ కష్టాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐ రిష్ ప్రైవేట్ ఫైనాన్స్ యాజమాన్యంతో చర్చల సందర్భంగా కొంగల జ్యోతి కుటుంబం ఒక్క నెల మాత్రమే వాయిదా చెల్లింపుకు రెండు రోజుల సమయం అడిగిందని తమకు టార్గెట్ సకాలంలో పూర్తి కావాలని ఇంటి వద్దకు వచ్చి అడుగుతున్నామని సదరు ఫైనాన్స్ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా మందా సైదులు మాట్లాడుతూ ఫైనాన్స్ కంపెనీలకు వినియోగదారుల ఇంటి మీదకు వెళ్లే హక్కు లేదని, పదేపదే ఫోన్ చేసి వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేసే హక్కు లేదని,అప్పు ఉన్న విషయం బహిరంగంగా వారి గౌరవ మర్యాదలకు భంగం కలిగించడం





అవుతుందని అన్నారు.వినియోగదారులు సకాలంలో వాయిదాలు చెల్లించకపోతే వారికి కంపెనీలు అపరాధ రుసుములు వసూలు చేస్తున్నాయని వాయిదాలు చెల్లించడంలో జాప్యం జరిగితే దానికి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆ మేరకు సంస్థలకు లాభం జరుగుతుంది. అయినప్పటికీ ఫైనాన్స్ కంపెనీల వేధింపులు పెరుగుతున్నాయి. తట్టుకోలేని వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వేధింపులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన అమౌంట్ ని చట్ట ప్రకారం వసూలు చేసుకునే హక్కు కలిగి ఉన్న కంపెనీలు చట్టాన్ని ధిక్కరించడం సరైనది కాదని అన్నారు. ఈ వేధింపులపై పోలీస్ శాఖ జోక్యం చేసుకొని హరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు తేలపోలు రాధాకృష్ణ మండల నాయకులు వడ్రానపు మధు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రంజాన్ తోపాల పంపిణీ కార్యక్రమం

మధిర మార్చి 27 (వుదయం ప్రతినిధి) ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రాయపట్నం రోడ్డు నందు గల షాది ఖానా నందు గురువారం రంజాన్ తోఫాల పంపిణీ కార్యక్రమం జరిగినది. పట్టణము,మండలం నందుగల 400 పేద ముస్లింలకు పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు మధిర మండల తహసిల్దార్ కె. రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ బాధ్యులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం తరఫున మధిర నియోజకవర్గస్థాయిలో వివిధ సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు ముస్లింలలో ముస్లిం సమాజంలో ఐక్యతను సాధించే టందుకు అందరూ కలిసికట్టుగా ఉండాలని ముస్లింలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని తెలిపినారు. ముస్లింలలో నిరక్షరాస్యత



అధికంగా ఉన్నదని మన పిల్లలను చదివించి వారిని ఉన్నత స్థానాలకు చేరే విధంగా మన ప్రయత్నాలు చేయాలని అన్నారు. ముస్లిం ఐక్య సంఘం ముస్లిం సోదర సోదరీ మణులలో దీన్ మరియు దునియా జ్ఞాన వ్యాప్తి కొరకు కృషి చేస్తుందని అందుకోసం ముస్లిం సోదరు లందరూ తాము చేసే ఈ సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలని వారి యొక్క సహాయ సహకారాల తోటి మరిన్ని ఎక్కువ సేవా కార్యక్రమాలు అందించగలమని తెలియజేసినారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం సెంటర్ కమిటీ ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్) ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శులు జనాబ్ సయ్యద్ కరీం మధిర మండల కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ గాలిబ్ సహాధ్యక్షులు మొహమ్మద్ జమీర్ జనాబ్ నజీమ్ సైదులు హైదర్, జాకీర్ హుస్సేన్, షేక్ మహబూబ్ సుభాని మొదలైన వారు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద పనులు జరగలేదని ఆరోపణ అవాస్తవం

- ఇప్పటికే డెబ్బది మూడు వేల రూపాయల పనులు పూర్తయినవి
- పరకాల ఎంపీడీవో


పరకాల, మార్చి 27(వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పథకం కింద పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభించలేదని ఆరోపణ చేయడం అవాస్తవమని పరకాల ఎంపీడీవో తెలిపారు. బుధవారం ప్రచురితమైన వార్త తమ పరువు పోయే విధంగా ఉందని ఆయన వాపోయారు. పరకాల పట్టణంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటికే లక్ష రెండు వేల రూపాయలకు నిధులు మంజూరు అయినావి, వాటికి సంబంధించిన పనులు 73000 రూపాయలవి పూర్తి చేశామని, దానికి గాను 73000 బిల్లులు చెల్లించామని ఆయన తెలిపారు. మిగతా పనులు త్వరలో పూర్తి చేస్తామని వివరాలు ఎంపీడీవో తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ఉల్లంఘన...

**1970 మరికల జెడ్ లో ఉన్న సర్వే నెంబర్లు మాయం...**

**సమాచార హక్కు చట్టం సెకండ్ ఆపిల్ వెళ్తున్న... జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

వెంకటాపురం మార్చి 27 (వుదయం ప్రతినిది) సమాచార హక్కు2005 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పూనెం సాయి డిమాండ్ చేశారు.గురువారం నాడు పాత్రికేయుల ముఖాముఖి సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రసంగిస్తూ.వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామమైన మరికల (జెడ్) గల కొన్ని సర్వే నెంబర్ లపై ఫిబ్రవరి 27న సమాచారం హక్కు 2005 చట్ట ప్రకారంగా 1970 నుండి నేటి వరకు సమాచారం హక్కు ద్వారా అడుగుతే 2011 నుండి రికార్డు ఉన్నాయని చెప్పడం విడ్డూరమని ఎద్దేవా చేశారు.రెవిన్యూ కార్యాలయంలో 1970 రికార్డు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదే సర్వే నెంబర్లు



గతంలో ప్రభుత్వ భూమి అయినప్పటికీ ప్రస్తుత కాలంలో అది ఒక గిరిజనేతరుడి కబంధ హస్తాలలో ఉందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో 1970 నుండి రెవిన్యూ రికార్డు ఏమైందని ఆయన మండిపడ్డారు. దీనిపై గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సెకండ్ అప్లికు వెళ్తామని న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన సంబంధిత రెవెన్యూ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టాన్ని కూని చేస్తూ గిరిజననేతర్లకు అక్రమ పట్టాలు చేస్తూ అధికారులకు డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మరికాల జెడ్ అక్రమ పట్టాలపై త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మీడియా ముఖంగా తెలిపారు.

# మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులకు 5 లక్షలు. ఎంపీల్ ఏడ్స్ 2024-2025 2 లక్షలు శంకుస్థాపన చేసిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



ఊర్కొండ మార్చి27(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంఈరోజు ఊరుకొండ మండలంలో ఊరుకొండ మండల కేంద్రంలో గద్వాల జేజమ్మ పాలమూరు పార్లమెంటు సభ్యురాలు భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ నిధుల ద్వారా 5 లక్షలు ఊరుకొండ మండల కేంద్రంలో సిసి రోడుకు మరియు 2 లక్షలు మొత్తం 7 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు పేదల పెన్నిధి నాగర్ కర్నూల్ జిల్లా కబ్బడి అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేయడం జరిగింది. ఎంజేర్ మాట్లాడుతూ గత కొంత కాలం నుండి ఎన్నో పార్టీలు ఎంపీలుగా గెలిచారు కానీ హైదరాబాదు ఢిల్లీకే పరిమితమయ్యారు ఎంపీ గారు అంటే పల్లెల్లో ప్రగతి పల్లెను అభివృద్ధి చేసే పతంలో నడిపించే విధంగా ఉన్నటువంటి మన జేజమ్మగారు మనకు ఎంపీ కావడం మన అదృష్టం రానున్న రోజుల్లో కూడా గ్రామాల్లో అనేక అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేసి అభివృద్ధి పథంలో గ్రామాలను ఉంచేలా చూస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ మండల నాయకులు ఆంజనేయులు మాజీ సర్పంచులు మాజీ వార్డు మెంబర్లు ధర్మేందర్ రెడ్డి శివయ్య లక్ష్మణ్ కుమార్ గౌడ్ సందీప్ కుమార్ బండి మల్లేష్ కొమ్ము శ్రీను రాచకొండ గోపి ఆంజనేయులు ఆంజనేయులు సంఘపగౌడ్ జగదీష్ గౌడ్ హరీష్ అనిల్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.


# కొత్త రేషన్ కార్డుల జారీ ఎక్కడ?

## బిజెపి పట్టణ అధ్యక్షుడు కంపాటి భగత్ రెడ్డి



అలంపూర్ మార్చి 27 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరూ ఎంతగానో ఎదురు చూస్తోంది కొత్త రేషన్ కార్డులకే. ఎందుకంటే పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను సేకరించింది. కొంతమంది ఆన్లైన్లో కూడా అప్లై చేసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పొందడానికి కొత్తగా పెళ్లయినవారు ఉమ్మడి కుటుంబంలో ఉన్న రేషన్ కార్డ్ నుంచి పేర్లు తొలగిస్తేనే కొత్తకార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ను ప్రామాణికం చేయడంతో కొత్తకార్డుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వకాలం నుంచి కొత్త కార్డులు అందించకపోగా మార్పులు చేర్పులు నోచుకోని పరిస్థితి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చినా, రాజకీయ ప్రకటనలే తప్ప సరైన స్పష్టత ఇవ్వడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సైతం రేషన్ కార్డ్ ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని మార్గదర్శకాలు విడుదల చేసింది. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేసుకుంటే ఉన్న నాలుక ఊడిపోయిన చందంలా మారినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కొత్తగా వివాహం అయినవారు రేషన్ కార్డ్ పొందేందుకు, తమ తల్లిదండ్రులతో ఉన్న తమ పేర్లను తొలగించు కున్నారు. కొత్తరేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొత్తవి రాకపోగా, ఉన్న పాత రేషన్ కార్డ్ లో పేరు డిలీట్ కావడంతో ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, తదితర గ్యారంటీలతో పాటు తాజాగా ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం సైతం పొందలేకపోతున్నామని యువకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేసే విషయం ఎలా ఉన్నా, కనీసం ఆ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా అవకాశం లేకపోవడంతో పేదవారు నష్టపోతున్నారని అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజలను మోసగిస్తున్నారు. ఇలాగే ప్రజలను మోసగిస్తే, గత బి.ఆర్.ఎస్ కు పట్టిన గతే ప్రస్తుత కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మాచారి, జి.రఘు, జింకాలి వెంకటేష్, జి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను సత్కరించిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పులి చంద్రమౌళి.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 27 వుదయం ప్రతినిధి: రాజపేట మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రకర్ అనిత ను గురువారం రాజపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి బృందం శాలువాతో సత్కరించారు. రాజపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఛాంబర్ లో అభినందనలు తెలుపుతూ సత్కరించగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, జగదీష్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం కోసమే కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం : ఎంఈఓ



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కొత్తపేట (బి) లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎల్ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ను మండల విద్యాధికారి ఎన్.విజయకుమార్ ప్రారంభించారు.గురువారం ఉదయం ఆయన ఆ పాఠశాలను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.

అయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు పాఠాలు త్వరగా అర్థం అవ్వడానికి ఏఐ కంప్యూటర్ల ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఇఫ్తార్ విందు!



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం రాత్రి ఇఫ్తార్ విందు కళాశాల క్యాంటీన్లో ఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ముస్లిం సోదరులు 45 రోజులపాటు పవిత్రంగా జరుపుకునే పండుగలలో రంజాన్ చాలా ముఖ్యమైందని. కళాశాలలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని హిందూ ముస్లిం, క్రిస్టియన్ సాంప్రదాయాలను గౌరవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుదర్శన్, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ . అసీం ఇక్బాల్, డాక్టర్ ఫిరోజ్, ఆర్ట్స్ కళాశాల ఎన్జీవో సంఘం అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్ కళాశాల బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : ట్రాఫిక్ పై ఆటో డ్రైవర్లకు నియమ నిబంధనలపై అవగాహన కల్పించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామారావు తెలిపారు. న్యూ శాయంపేట శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎస్సై ట్రాఫిక్ పోలీస్ రామారావు తో అవగాహన సదస్సులో పాల్గొనడం జరిగినది, ప్రతి డ్రైవరు యూనిఫాము, లైసెన్సులో కలిగి ఉండవలెనని కోరారు. ప్రతి డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపకూడదని ఆయన చెప్పారు. ఆటో డ్రైవర్లు మద్యం త్రాగకూడదని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డ్రైవర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## సర్పంచుల ముందస్తు అరెస్ట్



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) సర్పంచులకు వచ్చే పెండింగ్ బిల్లులను వెంటనే రిలీజ్ చెయ్యాలని మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ కోరారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా వారిని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం స్పందించి సర్పంచ్ లకు వచ్చే బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ లు సంతోష్, రవి ఉన్నారు.

## నేడే దమ్మపేట వారపు సంత నిర్వహణకు వేలం పాట

మార్చి 27 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో మార్చి 28వ తేదీ శుక్రవారం రోజున దమ్మపేట గ్రామ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకి వారపు సంత నిర్వహణ కోసం వేలం పాట నిర్వహిస్తామని పంచాయతీ అధికారులు ప్రకటించారు. 2025-26 వ ఆర్థిక సంవత్సరం గాను ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ వేలం పాట షరతులు ఏమనగా వేలంపాటలో పాల్గొనేవారు దమ్మపేట గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదని, వేలం పాటలో పాల్గొనే వ్యక్తి దారావతు కింద ఐదు వేల రూపాయలు చెల్లించి పాటలో పాల్గొనాలని అన్నారు, ప్రభుత్వం నిర్ణయించిన 95000 వేల మద్దతు నుండి వేలం ప్రారంభమవుతదని, పాల్గొనే వ్యక్తి వెయ్యి రూపాయల వ్యత్యాసంతో వేలంపాటలో పాట పాటకు పలకాలి అన్నారు. పాడు కున్న వ్యక్తి డిపాజిట్ తో కలిపి 80 శాతం సొమ్మును 24 గంటల్లో పంచాయతీ వారికి చెల్లించాలి, ఒకవేళ చెల్లించని యెడల డిపాజిట్ అమౌంటు తిరిగి ఇవ్వబడదు అని తెలియజేశారు. మిగిలిన 20 శాతం వేలం పాట సొమ్మును అక్టోబర్ 31 లోపు చెల్లించే లోపు దీనికి గాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రెండు చెక్కుల పై సంతకాలు చేసి పంచాయతీ వారికి సమర్పించాలి అన్నారు. 100 శాతం సొమ్మును చెల్లించని వారి పై,సివిల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆరు రోజులలో వేలంపాట పాడిన కౌలుదారు 200 రూపాయల జుడిషియల్ స్టాంపు పై అగ్రిమెంటు వ్రాయించి, రిజిస్టర్ చేయించి పంచాయతీ వారికి ఇవ్వాలి అన్నారు. ప్రతి మంగళవారం సంతలో పెట్టిన షాపుల వద్ద నుండి జతపరచిన షెడ్యూల్ లోని రేట్ల ప్రకారం పాట పాడిన కౌలుదారు పాట హక్కు పొందిన తేదీ నుండి రుసుములు వసూలు చేసుకునే హక్కు ఇవ్వబడతది అన్నారు అధిక రేట్లు వసూలు చేసిన కౌలుదారు రద్దు చేయబడుతుంది అని, వేలము జరుగు సమయంలో ఎట్టి కారణమూ చూపకుండా వేలము మొత్తమును ఆపుటకు, వాయిదా వేయుటకు గ్రామ పంచాయతి కి పూర్తి అధికారము కలదు. ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతి ప్రజలు వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.

## నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం...

**ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు...**
**అన్వి ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స...**



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ భవ్యశ్రీ అను బాలిక రాధ ధర్మరాజుల కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్వి ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిత్స ప్రారంభించారు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు 80 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి రఘు లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు

## 29వ తేదీన సర్వసభ్య సమావేశం

జయశంకర్ భూపాలపల్లి మార్చి 27(వుదయం ప్రతినిధి) ఈనెల 29వ తేదీన మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ముఖ్యకార్య నిర్వహణఅధికారి కుమ్మరి రాజబాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి మహాదేవపూర్ మండలంలోని రైతులందరూ పాల్గొనాలని కోరారు సర్వసభ్య సమావేశంలో 2024 -25 సంవత్సరం వరకు కొనసాగిన ఆర్థిక లావాదేవీల ఆమోదం గురించి 2023- 24 సంవత్సరంలో జరిగిన ఆడిట్ నివేదిక ఆమోదం గురించి రైతులకు నూతనంగా స్వల్ప కాలిక దీర్ఘకాలిక రుణాలు ఇచ్చుట గురించి వాయిదా మీరిన చిరు వ్యాపారుల మహిళా సంఘాల స్వల్పకాలిక రుణములపై లీగల్ చర్యలకై చర్చలు జరిపి ఆమోదించడం జరుగుతుందని తెలిపారు.

## నర్సంపేటలో బార్ అసోసియేషన్ ఎన్నికలు.

**అధ్యక్షుడిగా కొడదల సంజయ్.**
**ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి.**
**కోశాధికారిగా దాస్యం రంగనాథ స్వామి.**







నర్సంపేట మార్చి27(వుదయం ప్రతినిధి): నర్సంపేట లో బార్ అసోసియేషన్ 2025 - 26 ఎన్నికలు సంవత్సరం కాలంనకు నిర్వహించినారు. అధ్యక్షుడుగా కొడిదేల సంజయ్ కుమార్, ఉప అధ్యక్షుడుగా కొంగరీ రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటురి రవి, విజయం సాధించినట్లు తెలిపారు. మొత్తం బార్ అసోసియేషన్ లో 39 ఓట్లు ఉండగా 35 మంది ఓట్లు వినియోగించుకున్నారని ఎన్నికల అదికారులు కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి తెలిపారు. 2025 - 2026 జనరల్ బాడి అధ్యక్షుడుగా కొడిదేలా సంజయ్ కుమార్, ఉప అధ్యక్షుడుగా కొంగరి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోటురి రవి,సహాయ కార్యదర్శి గా కాంసాని అశోక్, కోశాధికారిగా దాస్యం రంగనాథస్వామి, ఈసీ మెంబర్స్ గా బొడ్డుపెల్లి అజయ్, లావుడ్య తిరుమాల్ చౌహాన్, ఎం.ప్రభాకర్, ఎం.ఎం కృష్ణ లను ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల విజయసాయించిన అభ్యర్థులకు భారతదేశం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదిమూలం శ్రీనివాసరావు దశ దిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





మధిర మార్చి 27 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో బంజారా కాలనీ నందు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు దశ దిన ఖర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో అందరితో కలిసి చురుగ్గా పాల్గొనె ఆదిమూలం శ్రీనివాసరావు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు, కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,మొండితోక సుధాకర్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్, టీవీ రెడ్డి వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## కోదాడలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం

**కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి.**



కోదాడ టౌన్ మార్చి 27(వుదయం) కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు,కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ఎంతో కాలం సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు అనుసరిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా పెన్షనర్లు సంఘంలో చేరి సామాజిక సేవా కార్యక్రమల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘు వరప్రసాద్, శోభ , భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం


**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, మార్చి 27(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవనంలో సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ను రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ను శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ. వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి, డాక్టర్ హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణా రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 25 % రిబెట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం



గద్వాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమె ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

## ఎస్పీని క మర్యాదపూర్వకంగా కలిసి మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్ పల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు మెట్ పల్లి నూతన సీఐ గా అనిల్ కుమార్ బదిలీపై వచ్చిన విషయం తెలిసిందే ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలువగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ను ఎస్పి అశోక్ కుమార్ అభినందించారు

## వ్యవసాయ శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో దాదాపు 6వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పండించారని మొక్కజొన్న పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

# వాటర్ పైప్ లీకేజీ పనుల పరిశీలన... మున్సిపల్ కమిషనర్ టి మోహన్



మెట్ పల్లి మార్చి 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వాటర్ సప్లై లీకేజీ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో వాటర్ లీకేజీ లేకుండా మంచినీరు కలుస్తాం కాకుండా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగాలని ట్యాంకులలో బ్లీచింగ్ పౌడర్ కలపాలని సిబ్బందిని ఆదేశించారు మిషన్ భగీరథ నల్ల నీరు పట్టుకోకుండా రోడ్డుపై వదిలేసినచో ఆ నల్లాలను డిస్కనెక్షన్ చేయాలని ఆదేశించారు నల్లా బిల్లు కట్టని వారు వెంటనే కట్టాలని తెలియజేశారు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వహించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కమీషనర్ టీ మోహన్ తో పాటు ఇన్చార్జి సానిటరీ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గాలు ఎన్నిక



జన్నారం,మార్చ్ 27(వుదయం విలేఖరి) తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జన్నారం,పొన్కల్,అక్కపెల్లి గూడెం ఉమ్మడి గ్రామాల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామాల వ్యవస్థాపకులు ఎరుకల రాజుగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు మహ్మద్ అలీం తెలియజేశారు.గౌరవ అధ్యక్షులుగా గొల్లపెల్లి చంద్రమౌళి గౌడ్,అద్యక్షులుగా తాల్లపెల్లి రాజేష్, ఇంచార్జి గా హైమద్ పాషా, ఉపాధ్యక్షులు గా మహ్మద్ సమీర్, కట్లకుంట గంగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్, శేఖర్, సింహరాజు, దుమల్ల లింగన్న, ప్రధాన కార్యదర్శి బద్దపురం శివరామకృష్ణ, గట్ల చందూ, మణికంఠ ప్రచార కార్యదర్శి జునూగూరి లక్ష్మణ్, హబీబ్ ,కార్యదర్శి కలీమ్, కట్లకుంట సురేష్, రాసమల్ల అశోక్, కోశాధికారి మగ్రిపెల్లి అంజయ్య, అధికార ప్రతినిధి కిరణ్ సింహరాజు, మేడిషెట్టి రవికుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి సాదిక్ గుండారపు రాజేష్, ముఖ్య సలహదారులు బొయిని శేఖర్, బట్టల రాకేష్ గౌడ్, బొంతల లక్ష్మణ్, సలహాదారులుగా జిలకర పోషన్న, బుర్రగడ్డ వెంకటేష్ సాదిక్ బాబా, కార్యవర్గ సభ్యులు ఉప్పు వేణు కొండ గోపాల్ గుండా ప్రశాంత్ ముత్తంగి మహేశ్ షకీర్ ను నియమించారు.ఆ గ్రామ ఉద్యమ నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవ్సరాలుగా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతూ ఎన్నో సేవా కార్యక్రమల్లో ముందుంటున్న వారికి పదవులు దక్కడం అభినందనీయమని సీనియర్ ఉద్యమ నాయకులు దుమల్ల ఎల్లయ్య, మెరుగు సత్యగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, ఖాదర్ ఖాన్, లింగం, అంజన్న లు అన్నారు.

### విజయ శ్రీ సూపర్ మార్కెట్ ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



యాదాద్రి భువనగిరి /మార్చ్ 27 వుదయం పతినిధి :-మోత్కూర్ లో విజయ శ్రీ సూపర్ మార్కెట్ ని గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ ప్రోపైటర్ ధబ్బేటి విజయ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత,మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య,కాంగ్రెస్ ,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గుండగొని రామచంద్రు, జంగ శ్రీను,నాయకులు నాగార్జున రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు,మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యాదాద్రి భువనగిరి/మార్చ్ 27 వుదయం పతినిధి:- మోత్కూర్ లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించారని %చీూఖ×% మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ.. 6 వేల కోట్లతో ప్రారంభించిన రాష్ట్రంలోని అర్హులైన యువకులకు 50 వేల నుండి 4లక్షల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.
ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారని వివరించారు. ఈ పథకాన్ని బట్టి 60 నుంచి 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ వస్తుంది. ఈ పథకం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి,



మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ది పొందనున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరసానిపల్లి సందీప్. మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష నాయకులు నిమ్మల రమేష్ పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి ఒక సంవత్సర కఠిన కారాగార జైలు శిక్ష....

**4 వేల రూపాయల జరిమానా...**

కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) వరకట్న వేధింపు కేసులో ఒకరికి ఒక సంవత్సరం కఠిన కారాకార జైలు శిక్షతో పాటు 4000 రూపాయల జరిమానా విధిస్తూ కోరుట్ల జే ఎఫ్ సి ఎం జడ్జి పావని తీర్పునిచ్చారు సిఎంఎస్ సబ్ ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం కోరుట్ల కు చెందిన రాములకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన యశోదకు 2007 సంవత్సరంలో వివాహం జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత అదనపు కట్నం తేవాలంటే రాములు తన భార్య యశోదను తరచూ వేధించేవాడు ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పలు పంచాయతీలు సైతం జరిగాయి అయినప్పటికీ రాములు మారకుండా మరోసారి తన భార్యను వేధించడంతోపాటు 2016 జూన్లో అదనపు కట్నం కోసం వేధిస్తూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయగా బాధితురాలు కోర్టు ద్వారా కోరుట్ల పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ తన వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార జైలు శిక్షతోపాటు నాలుగువేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి పావని తీర్పునిచ్చారు

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

జన్నారం,మార్చ్ 27(వుదయం విలేకరి) నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జన్నారం మండలం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,వ్యవసాయ అధికారిని సంగీత అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం నందు



నకిలీ ప్రత్తి విత్తనాల కట్టడి పై వివిధ ప్రభుత్వ శాఖలు,ఎరువుల విక్రయ కేంద్రాల డీలర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలను అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే తమ దృష్టికి తీసుకురావాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.డీలర్స్ తప్పనిసరిగా రైతులకు ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రశీదు ఇవ్వాలని అన్నారు.పత్తి విత్తనాలు, గ్లై ఫోసేట్ గడ్డి మందు బయట జిల్లాల నుండి ఇక్కడికి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద నిఘా ఏర్పాటు చేశామని తహశీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బిక్ లాల్,ఆర్ ఐ లు భానుచందర్, గంగరాజ,వ్యవసాయ విస్తరణ అధికార్లు ఎం.త్రినంధ్య,ఎన్ డి అక్రముల్లహ,కే.దివ్య,కే.లవన్ క్రిష్ణ,ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

### గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావాలని నరసింహునికి పూజలు



ధర్మపురి మార్చ్ 27( వుదయం విలేఖరి ) చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావాలని కోరుతూ గురువారం ధర్మపురికి వాస్తవ్యులు,అభిమాని విశాఖడీ లర్ రేణిగుంట. ప్రసాద్ ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థా నంలో ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
వివేక్ కు మంత్రి పదవి రావాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలిపారు.

# తాడిచెట్టు నుండి పడిన కల్లుగీత కార్మికుని పరామర్శించినలిమండల అధ్యక్షులు మహేందర్ గౌడ్

జనగాం / మర్చి 27 వుదయం ప్రతినిధి: జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కేంద్రానికి చెందిన గంగాదేవి నరసింహులు %బా/ బా% పోశయ్య రోజు వారి వృత్తిలో భాగంగా బండ శ్రీశైలం వారి బాయి దగ్గర తేదీ 24/03 /2025 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలు జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగామ సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ హాస్పిటల్ కు తీసుకుపోయారు. చికిత్స పొందుతూ ఈరోజు డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన నరసింహులు ను ఈరోజు పరామర్శించిన. కల్లుగీత కార్మిక సంఘం లింగాల ఘణపురం మండల అధ్యక్షులు బన్నగాని మహేందర్ .జిల్లా కార్యదర్శి



బాల్నేవెంకట మల్లయ్య మండల ఉపాధ్యక్షులు బుశిగంపల సమ్మయ్య కార్యదర్శులు , కూటిగంటి రమేష్, టి సి ఎస్ అధ్యక్షులు బోయిన స్వామి, ఉపాధ్యక్షులు బెజ్జం ఆంజనేయులు, కార్యదర్శి ఎడ్ల తిరుపతి, గంగదేవి లక్ష్మయ్య ,బోయిని శివకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంతు, ఎడ్ల మల్లేశం, బోయిని జంపి, బోయిన మల్లేశం, ఆకుల నరసింహులు,వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. నడుముకు మోకాళ్ళకు తలకు బలమైన గాయాలు తగిలిన అని చెప్పారు. అనంతరం బన్నగాని మహేందర్ గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు ఎక్కడో ఒకచోట తాడిచెట్టు నుండి పడి మరణించడం అంగవైకల్యా అవడం జరుగుతుంది. జనగామ జిల్లా కేంద్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలి. కల్లుగీత కార్మిక కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని. ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం త్వరగా ఇచ్చి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ. అలాగే పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. వారితో కుటుంబ సభ్యులు గంగాదేవి రేణుక, అరుణ్ ,వైష్ణవి, పావని ,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి...

## : ఎన్ ఎం సి బిజెపి నాయకులు



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),భారతీయ జనతా పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ లో వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత ఇక్కడున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ముందు చూపు లేకపోవడం కాసులకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం ద్వారా నిజాంపేట్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ సదుపాయం లేకుండా ఎన్నో కమర్షియల్ బిల్డింగ్స్ నిర్మించటం జరిగిందని నిజాంపేట్ కమాన్ నుండి డిమార్ట్ వరకు రోడ్డుకు ఇరువైపులా వివిధ వర్తక షాపులతో పాటు రోడ్డుకి ఇరువైపులా ఉన్న షాపుల దగ్గరికి వచ్చే కస్టమర్స్ రోడ్డుపైన పార్కు చేయడం ద్వారా వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాకుండా యాక్సిడెంట్లు అవుతున్నాయని రాజీవ్ గృహకల్ప, బండారి లేఔట్, ప్రగతినగర్ కు వెళ్లడానికి నిజాంపేట్ పాత గ్రామ పంచాయతీ రోడ్డును వాహనదారులు ఎక్కువగా ఉపయోగించుకోవటంతో ఆ దారిలో షాపులు రోడ్డు ఇరువైపులా ఆక్రమించి వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రోడ్లను ఆక్రమించిన షాపులను తొలగించి రోడ్డుపైన పార్కు చేసిన వాహనదారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని అలాగే ఎన్ అర్ ఐ కాలేజ్ రోడ్డును అదేవిధంగా పాత గ్రామపంచాయతీ రోడ్డును వన్ వేగా రూపొందించాలని మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ ని కోరడం వారు సానుకులంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకులు సచిన్ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం...

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు సమకూర్చుకోవాలి...
- రైతులకు సరిపడా టార్పాలిన్ ఏర్పాటు చేసుకోవాలి...
- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత





జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) జిల్లా సమైక్యత కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత రాబోయే యాసంగి 2024 – 25 మరి ధాన్యం కొనుగోలు విషయంలో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశాన్ని అదనపు కలెక్టర్ బిఎస్ లతా ప్రారంభిస్తూ యాసంగి 2024-25 సీజన్ నందు జిల్లాలో 1,18,417 హెక్టార్ల వరి సాగు చేయడం జరిగిందని దీనికి 6,23,849 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు ఈ ఆసంగి సీజన్లో వరి ధర గ్రేడ్ ఏ 2320 కామన్ ధర 2300 సన్న రకం బోనస్ 500 కలవు ఈ సీజన్కు ఐకెపి 103 పేస్ 20073 మెప్మా ఒకటి మొత్తం 47 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగింది ప్రతి కొనుగోలు కేంద్రంలో రెండు ప్యాడి క్లీనింగ్ మిషన్స్ అందుబాటులో ఉండాలి. టోకెన్ పద్ధతి పాటించాలని రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని ఏ రోజుకు ఆరోజు ఎస్ ఏ కు చెక్ చేసి రికార్డు చేయాలని తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు పాటించి ప్రతి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులైన నీడ మంచినీరు తాత్కాలిక టాయిలెట్స్ సమకూర్చుకోవాలని విద్యుత్ కనెక్షన్ ఆన్లైన్ వసతి ఉండాలని ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు ఈ ఆసంగిలో 71 మిల్లులు ఉన్నందున ప్రతి రైస్ మిల్లులో 50 నుండి 60 అమాలీలను సమకూర్చుకోవాలన్నారు ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారీలను త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరపాలలో క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సహకార శాఖ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా సహాయ కమిషన్ లేబర్ డిపార్ట్మెంట్ జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి జిల్లా రవాణా శాఖ అధికారి పౌరసరపరల క్షేత్ర సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

**కమిటీలో ఎమ్మెల్యే సంజయ్ కి స్థానం కల్పించాలి...**

కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) శాసనసభ సమావేశాల జీరో అవర్ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ సమస్యలను సభలో లేవనెత్తిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నియోజకవర్గంలో షుగర్ ఫ్యాక్టరీ ఉందని గత ప్రభుత్వం తదనంతరం ప్రైవేట్ పరం అయ్యిందని కేసీఆర్ 2014 – 15 లో ఒక సహకార సంఘం ఏర్పాటు చేసి షుగర్ ఫ్యాక్టరీ పై అధికారం రైతులకు ఇద్దామని ఆలోచన చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కమిటీని వేశాం అన్నారు గతంలో దివంగత ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ని కానీ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న తనను కానీ కమిటీలో చేర్చలేదు అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తండ్రి విద్యాసాగర్ రావు కూడా చెరుకు రైతుల పక్షాన నిర్వహణ దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు భవిష్యత్తులో రైతాంగానికి ఇబ్బందులు లేకుండా కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న షుగర్



ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు అక్కడే చెరుకు రైతుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి కమిటీలు ఎమ్మెల్యేగా తనకు స్థానం కల్పించాలని కోరారు భవిష్యత్తులో రైతాంగ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పరిశ్రమల శాఖ మంత్రి త్వరగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు

# కొంపల్లిలో సి సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన...



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో సి.సి రోడ్డు నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీకారం చుట్టారు. ఈ కారిక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కావాలి గోపాల్ మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం, అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దయాకర్ గుప్త తదితరులు పాల్గొనారు.

# ఎంఎంటిఎస్ ఘటనను

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించాలి నిందితుడికి కఠిన శిక్ష విధించాలి

**- ఐద్వా నేతల డిమాండ్**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మార్చి27(వుదయం ప్రతినిధి): ఎంఎంటిఎస్ రైల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళపై అత్యాచారానికి ప్రయత్నించగా తనను కాపాడుకోవడానికి ఓ యువతి కొంపల్లి ప్రాంతంలో రైల్ నుండి దూకింది. ముఖానికి గాయంతోపాటు కుడి చెయ్యి ,పక్కటెముకలు విరిగిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న అమ్మాయిని ,తల్లిదండ్రులను గురువారం ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కెన్ ఆశలత పరామర్శించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అమ్మాయి తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు, తల్లిదండ్రులు కూలి నాలి చేసుకుని బ్రతుకుతున్నారు. అమ్మాయికి ప్రభుత్వ ఉద్యోగము, ఇవ్వాలని ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాత్రి సమయంలో ఖాళీగా వెళ్తున్న



ఎం ఎం టి ఎస్ రైల్లో ఆకతాయిలు ఒంటరిగా ఉన్న అమ్మాయిలపై వేధింపులు గత ఆరు, ఏడు నెలల నుండి జరుగుతున్నా.. ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని వారు ఈ సందర్భంగా విమర్శించారు. రైల్వే అధికారులపై ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలకు, అమ్మాయిలకు ఇంట్లో గాని ,బయట గాని ,గుడిలో గాని, రైల్లో గాని భద్రత కరువవుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. కావున కేంద్ర ప్రభుత్వం రైల్వే లలో సీసీ కెమెరాలు పెట్టాలని, మహిళను వేధిస్తున్నప్పుడు రైలు ఆగిపోవడానికి ఒక బటన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు.

# నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు...

## మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల నరేష్....

అన్నపురెడ్డిపల్లి, మార్చి 27 : (వుదయం ప్రతినిధి )మండల పరిధిలోని నర్సాపురం(రాజపురం) గ్రామ పంచాయతీలో వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము అని పంచాయితీ కార్యదర్శి మోటర్లు రిపేర్ వుండటంతో ఉన్నత అధికారులు దృష్టికి తీసుకుపోవడంతో ఎంపీడీవో మహాలక్ష్మి ఎంపీఓ షబనా స్పందించి వాటిని గురువారం రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు అందించడం జరిగింది.గ్రామంలో పంచాయితీ కార్యదర్శి పాషా ఎంతో ఉత్సాహంగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తీర్చుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ళు ఏరులై పారుతున్న ముందస్తుగా నీటి సమస్య రాకుండా రెండు మోటర్లు రిపేర్ చేయించడం పట్ల గ్రామ ప్రజలుతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు ఆయనకు అభినందనలు తెలియజేశారు.గత వారం రోజులు క్రితం నీటి సమస్య గురించి ముందస్తు తీసుకోవాలని కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు వేముల





నరేష్ బాబు కోరగా అధికారులు మండలంలో నీటి సమస్య రాకుండా కదిలి రాజాపురం గ్రామంలో రెండు మోటర్లు రిపేర్ చేయించి ప్రజలకు నీటి సమస్య రాకుండా చేయడం అభినందనీయం మండలంలో నీటి సమస్య కోసం వెంటనే కదిలిన అధికార యంత్రాంగం మండలంలో వున్న ప్రధాన సెంటర్ లో గల చేతి పంపులు కూడా రిపేర్ చేయించి ప్రజలకు చేతి పంపు నీళ్ళు అందించాలని కోరుకుంటున్నాము.

# బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన...

## బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులు



జగిత్యాల మార్చి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పర్యటన అనంతరం మెడికల్ కాలేజ్ గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు బీసీ కులాలలోని వీరముష్టి పిచ్చకుంట్ల దొమ్మర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు తమ కులం పేరు విద్యాలయాలు ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని వీరభద్ర పిచ్చగుంట్ల దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మన్ పేర్కొన్నారు పరిశీలన అనంతరం ఈ విషయాన్ని 29 తేదీ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో అత్యంత పేదలను గుర్తించి అందులో వీరిని కూడా అర్హత ఉన్న వారికి వర్తింపజేయాలని వారికి కావాల్సిన కుల దృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి ఇబ్బందులు లేకుండా వెంటనే జారీ చేయాలని అధికారులకు ఆదేశించామని చైర్మన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా 75 కుల వృత్తుల వారికి అవకాశం కల్పించిందన్నారు ఆర్థికంగా లేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇవ్వడం జరుగుతుందని దీనిలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యేల ఈ విషయంలో భాగం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు దొమ్మర వీర ముష్టి కులాలకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.2014లో తెలంగాణ ఏర్పాటయ్యాక 27 కులాలను ఆంధ్రా వాళ్లు అని తొలగించడం జరిగిందని వారిని కూడా బీసీలో చేర్చాలని మా కమిషన్ దృష్టికి వచ్చి కలవడం జరిగింది అఫిడెంట్ ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చామని తెలిపారు లోకల్ బాడీస్ ఎలక్షన్ల కోసం రిజర్వేషన్ల పెంపు 42 శాతం బీసీలకు ఈ మధ్యనే అసెంబ్లీలో ఆమోదం పొందినట్లు గుర్తు చేశారు జిల్లాలోని టిఆర్ నగర్ గాంధీ నగర్ పలు ప్రాంతాల్లో పర్యటించామని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ తిరుమలగిరి సురేందర్ రంగు బాల లక్ష్మి బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు

# బి.ఆర్.ఎస్. మాజీ గ్రామ పంచాయతీ సర్పంచుల అరెస్టు



వేంసూరు,మార్చి27, (వుదయం ప్రతినిధి) బి.ఆర్.ఎస్.పార్టీ తరపున నాడు గెలిచిన గ్రామ పంచాయతీ సర్పంచులు అయిన నేటి మాజీ సర్పంచుల ను గురువారం వేంసూరు పోలీసులు అరెస్టు చేశారు.వివరాలలోకి వెళితే పదవిలో వున్న కాలంలో గ్రామ పంచాయతీ లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుంటే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వుండే దానికి నాటి సర్పంచులు,గ్రామ పంచాయతీల కార్యదర్శులు లక్షలాది రూపాయలు అప్పుగా తెచ్చి పరిపాలన సవ్యంగా సాగించారు.ఇంతలో ఎన్నికల కోడ్ వచ్చి ఆ బిల్లులు మంజూరు కాకుండా ఆగిపోయాయి.తరువాయి సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి బిల్లులు మంజూరు చేయకపోవడంతో మాజీ సర్పంచులకు భారంగా మారింది.దీంతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో చర్చ చేయాలని కోరుతూ గురువారం నాటి సర్పంచులు తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మండల పరిధిలోని చౌడవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గాయం రా%శీ%బాబు,చౌడ వరం తండా మాజీ సర్పంచ్ మూడు రాందాస్,లింగపాలెం మాజీ గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర రమేష్ లను అరెస్టులు చేశారు.

# దరఖాస్తుదారులకు ధ్రువ పత్రాలు వెంటనే ఇవ్వాలి...

**: కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు**



కుత్బుల్లాపూర్, మార్చి 27,(వుదయం ప్రతినిధి ),టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అండగా ఉండడానికి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం జరగకుండా చూడాలని, దరఖాస్తు చేసుకున్నవారికి తొందరగా వాటిని అందించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, బాచుపల్లి తహశీల్దార్, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ కు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, జక్కుల మల్లేష్,పరశురాం గౌడ్, ధర్మారెడ్డి, శ్రీనివాస్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేష్,
జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మా లో మరో సంచలనం.. "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2!!

## 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై ఈ షో మార్చి 29 న ప్రారంభం శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరించబోతోన్న స్టార్ మా

హైదరాబాద్,మార్చి27వుదయం (ప్రతినిధి): పదహారు మంది సెలెబ్రిటీలు.. ఇద్దరు స్టార్ లీడర్స్.. ఒక ఎనర్జిటిక్ ప్రేజెంటర్.. ఒక సక్సెస్ ఫుల్ ఫార్మాట్.. గెలవాలనే పట్టుదల.. ఓటమి ని గెలుపుగా మలుచుకోవాలనే తపన.. ఒకే వేదికపైన ప్రేక్షకులకు వినోదం అందించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తే.. ? ఆ వేదిక పేరు, ఆ వేడుక పేరు "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్". ఇది స్టార్ మా అందించబోతున్న సరికొత్త షో. కిరాక్ బాయ్స్, కిలాడి గాళ్స్ హోరాహోరీగా పోటా పోటీగా తలపడబోతున్నారు. ఇది – అమ్మాయిలకీ అబ్బాయిలకీ మధ్య ఇంటరెస్టింగ్ వైల్డ్ ఫైర్.. తగ్గేదేలే అని పోటీ పడుతున్న టీమ్స్ తో కొత్త వార్ "కిరాక్ బాయ్స్ కిలాడి గాళ్స్" సీజన్ 2. !!సినిమా, టీవీ రంగాల్లో తమదైన ముద్ర వేసిన సెలెబ్రిటీలు ఈ షో లో రెండు టీమ్స్ గా ఓ ఆట ఆడబోతున్నారు. అటు




అమ్మాయిలు, ఇటు అబ్బాయిలు ఛాలెంజెస్ తో ఒకరిని మించి మరొకరు సత్తా చూపించడానికి రెడీ అవుతున్నారు. గెలుపు కోసం ఎత్తులు, పై ఎత్తులతో ప్రేక్షకులను అలరించడానికి అన్ని అస్త్రాలు సమకూర్చుకుంటున్నారు. ఈ షో లో పాల్గొంటున్న ప్రతి కంటెస్టెంట్ ఒక్కో స్పెషల్ టాలెంట్ తో ఈ షో కి వస్తున్నారు. "ఎప్పటికీ.. నో కాంప్రమైజ్ " అనే యాటిట్యూడ్ తో ప్రతిఒక్కరు ఎదురు టీం తో తలపడబోతున్నారు.స్మాల్ స్క్రీన్ సంచలనం శ్రీముఖి ఎనర్జిటిక్ గా ఈ రెండు టీముల సమరాన్ని నడిపించబోతున్నారు. ఆర్టిస్టులను, సెలబ్రిటీ లను డీల్ చేయడంలో ఎంతో అద్భుతమైన సమయస్ఫూర్తి తో వ్యవహరించే శ్రీముఖి 16 మంది కంటెస్టెంట్స్ ని, ఇద్దరు లీడర్స్ ని బాలన్స్ చేయబోతున్నారు. ఈ షో లో ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ "కిరాక్ బాయ్స్" తరపున లీడ్ చేయబోతున్నారు. ప్రెజెంటర్ గా, నటిగా తనకంటూ ఒక ఇమేజ్ సంపాదించుకున్న అనసూయ "కిలాడి గాళ్స్"కి ప్రతినిధిగా వుంటున్నారు. ఒకసారి గెలిచిన ఆనందంలో, దాన్ని ఈ సారి కూడా రిపీట్ చేద్దాం అనుకుంటున్న "కిరాక్ బాయ్స్", ఫస్ట్ సీజన్ ఓడిపోయిన అవమానంతో ఈ సీజన్ ఎలాగైనా కొట్టాలి అనే పట్టుదలతో రగిలిపోతున్న "కిలాడి గాళ్స్" మధ్య పోటీ చాలా చాలా ఇంటరెస్టింగ్ గా వుండబోతోంది.కిరాక్ బాయ్స్ గా ఈ షో లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు – మానస్, కాస్కో నిఖిల్, బంచిక్ బబ్లూ, పృథ్వీ, శివ్, ఇమ్మాన్యుయేల్, దిలీప్, సాకేత్. కిలాడి గాళ్స్ గా పోటీ పడబోతున్నవారు – హమీదా, రోహిణి, తేజస్విని మడివాడ, సుష్మిత, లాస్య, శ్రీ సత్య, దేబ్ జానీ, ఐశ్వర్య. 16 మంది సెలబ్రిటీ లు ఒకే వేదికపై చేయబోతున్న సందడి, సంబరం తో ఈ షో మార్చి 29 న ప్రారంభం అవుతుంది. శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ప్రేక్షకుల్ని అలరించబోతోన్న స్టార్ మా?.

# నిలకడగా పెద్దాపూర్ గురుకుల విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి...

కోరుట్ల మార్చి 27 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన మెట్పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్ష తండ్రి కిరణ్ కుమార్ ఉదయం 10 గంటల 30 నిమిషాల అస్వస్థకు గురై కళాశాల ప్రిన్సిపాల్ ను ఇంతకు ముందు జరిగిన సంఘటనతో ఆందోళనలో ఉన్న విద్యార్థిని చూసి ప్రిన్సిపాల్ ఆర్డిఓ కి సమాచారం అందజేసే కోరుట్లలోని డాక్టర్ రవికిరణ్ పిల్లల ఆస్పత్రి కి రిఫర్ చేయడం జరిగింది అది చూసిన డాక్టర్ ఏదో చీమలు కరిస్తే వచ్చిన స్క్రాచేస్ లాగా ఉన్నాయని అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నారు విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉండడం వల్ల ఇంటికి పంపించారు ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన విద్యార్థిని పరామర్శించారు అయిలాపూర్ వైద్యాధికారి పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డాక్టర్ సమీనా పెద్దాపూర్ గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది రాపర్తి హర్ష అనే విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు గురుకులంలో వైద్యాధికారి 56 మందిని స్కిన్ అలర్జీలు కడుపు నొప్పితో బాధపడుతున్న విద్యార్థులకు చికిత్స అందించారు పరిసరాలను శుభ్రం చేయవలసిందిగా ప్రిన్సిపాల్ కు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ సమీనా వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యుడిగా కంకల ఏలేందర్



యాదాద్రి భువనగిరి / మార్చి వుదయం ప్రతినిధి : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మూటకొండూరు మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, కురుమ ముద్దుబిడ్డ డాక్టర్ కంకల ఏలేందర్ ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించినందుకు ఉత్సవ కమిటీ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి, బిసి సంక్షేమ సంఘానికి ,కురుమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు అప్పగించినందులకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

# తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా ప్రారంభమయిన వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి మార్చి 27 : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో గురువారం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కంకణ బట్టర్ భరత్ కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో మేష లగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవింద






నామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్ఠింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు. అనంతరం సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

# కార్పొరేట్ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి..

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి...

### –తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్

ములుగు జిల్లా మార్చి27(ప్రుదయం ప్రతినిధి): వెంకటాపురం, వాజేడు, కన్నాయ గూడెం మండలాల్లో నకిలీ మొక్కజొన్న ఫౌండేషన్ సీడ్ వల్ల నష్టపోయిన రైతులకు కార్పొరేట్ విత్తన కంపెనీల నుండి పరిహారం ఇప్పించి, విత్తన కంపెనీల పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు.గురువారం హైదరాబాద్ ఆర్ టి సి క్రాస్ రోడ్ వద్ద గల రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో టి సాగర్ మాట్లాడుతూ... పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు . ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు ,కన్నాయ గూడెం మండలాల్లో బహుళజాతి కంపెనీల ఏజెంట్లుగా ఉంటూ మొక్కజొన్న నకిలీ విత్తనాలు రైతులకు ఇస్తున్నారని అన్నారు . దీనివల్ల రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు 5,000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . నకిలీ సీడ్ విత్తనాల వలన మరణించిన వ్యక్తికి కంపెనీ 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వేల ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలన్నీ ఒక్కో రైతుకు ఎకరానికి 2 లక్షల రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. అగ్రికల్చర్ అధికారులు సర్వే చేసి నష్టాన్ని అంచనా వేసింది 959 మంది రైతులు 2178.68 ఎకరాలలో నష్టం జరిగిందని అంచనా వేశారు. కంపెనీలకు సంబంధించి బేయర్ , మాన్సంటొ, హైటెక్, సింజంట, నూజివీడు, సిపి, పెన్నా, కావేరి, కంపెనీలకు సంబంధించిన విత్తనాలను వేశారు. ప్రతి సంవత్సరం వేసిన పంటలు నష్టం జరిగితే 85,000 నుండి 90 వేల వరకు కంపెనీలు నష్టపరిహారాన్ని ఇచ్చేది కానీ కంపెనీ ఏజెంట్లు(ఆర్గనైజర్ లు) గిరిజన రైతులకు పదివేల నుండి 30 వేల వరకు మాత్రమే నష్టపరిహారాన్ని ఇస్తూ మిగతా నష్టం సొమ్మును ఏజెంట్లే తీసుకునేవారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో నష్టం జరగడం వల్ల పై విషయాలన్నీ వెలుగులోకి వస్తున్నాయి. ఒక విత్తన ఏజెన్సీ ఏటునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ యాక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతో మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వాలని,కాని విత్తన కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు.

# మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాల్గవసారి ఎన్నికైన బోజెడ్ల పుల్లారావు



మధిర,మార్చి27(ప్రుదయం ప్రతినిధి)మధిర బార్ అసోసియేషన్ 2025-26 సంవత్సరానికి గాను అధ్యక్షుడిగా బోజెడ్ల పుల్లారావు ఎన్నికైనారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో మొత్తం 31 ఓట్ల గాను 19 ఓట్లు సాధించి ప్రత్యర్థి పల్లపోతు కృష్ణారావు పై 7 ఓట్ల తేడాతో విజయం సాధించారు.మొటమర్రి గ్రామానికి చెందిన బోజెడ్ల పుల్లారావు గతంలో మూడుసార్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై గురువారం జరిగిన ఎన్నికల్లో నాల్గవ సారి గెలుపొందిన బోజెడ్ల పుల్లారావు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు బిల్డింగ్ కమిటీ సభ్యులు పుల్లారావును అభినందించారు.

# విద్యుత్ లైన్ మార్పిడి కోసం లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు పట్టు బడ్డ విద్యుత్ శాఖ ఏఓ



హైదరాబాద్,మార్చి27ప్రుదయం (ప్రతినిధి): విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవో ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్.సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ( %ూజదీ%) అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోని ఎవరైనా లంచం డిమాండ్ చేసేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

# ఘనంగా చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం




హైదరాబాద్,మార్చి27ప్రుదయం (ప్రతినిధి): శివసేన గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణ గూడా శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర చత్రపతి, శివాజీ మహారాజ్ 398 వ జన్మదిన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం హిందూ సామ్రాజ్య దినోత్సవం, ప్రతి సంవత్సరం ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా జరుపుకుంటారు. ఛత్రపతి శివాజీహిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు. 1674 జూన్ 6న (జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి) రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారు. శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడు. ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూస శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవినాష్ కుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ కుమార్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గౌటి గణేష్ శివసేన గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కరణ్ సూర్య వంశీ తదితరులు పాల్గొన్నారు

# విజయవంతమైన జాబ్ మేళా

## 43 మంది ఎంపిక



నాగర్ కర్నూల్ మార్చి 27(ప్రుదయం ప్రతినిధి) ఎస్ కె ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లా లోని బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) లో గురువారం నిర్వహించిన బాబ్ మేళా విజయవంతమైంది. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎస్ ఎలక్ట్రానిక్ లో ఐఫోన్ మొబైల్ అసెంబ్లింగ్ ఆపరేటర్స్ గా పనిచేయుటకు నిర్వహించిన మేళాకు హాజరైన అభ్యర్థులను సంస్థ మేనేజర్ దక్షిణ మూర్తి,కో.ఆర్డినేటర్ లు రేణుక, సుబ్రహ్మణ్యం లు ఇంటర్వ్యూ చేశారు. ఎంపిక చేయాల్సిన ఉద్యోగానికి సంబంధించి అభ్యర్థుల నుంచి అవగాహన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు రీజనింగ్ పరీక్ష నిర్వహించారు. జాబ్‌మేళాకు 135 మంది నిరుద్యోగులు హాజరుకాగా, ప్రతిభ, అవగాహన సామర్థ్యం ఆధారంగా 43 మందిని ఎంపిక చేసి ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ దక్షిణమూర్తి మాట్లాడుతూ ఎంపికైన వారందరికీ 26 రోజులు పాటు ఉచిత వసతి, రవాణా మరియు భోజనం సౌకర్యం కల్పిస్తూ 17200 లు జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపాల్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు, లైబ్రేరియన్, ప్లేస్ మెంట్ కో.కన్వీనర్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మజ,ఐ క్యూ ఎ సి కో.ఆర్డినేటర్ డాక్టర్ సుష్మ అభినందించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమ్య ,రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# తాగి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజుల జైలు శిక్ష

వెల్దండ మార్చి 27 (ప్రు దయం ప్రతినిధి) మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు

వివరాల్లోకెళ్తే గత సంవత్సరం డిసెంబర్లో వెల్దండ పోలీస్ వాహన తనిఖీ లో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇస్లావత్ శ్రీను నివాసం భగత్ సింగ్ తాండా కల్వకుర్తి చెందిన వ్యక్తి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేయగా అట్టి కేసు లో కల్వకుర్తి కోర్టు న్యాయ మూర్తి జాడ కావ్య కేసు ను విచారించి ముద్దాయి కి 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు

# ప్రాథమిక సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం

### –పలు అంశాలపై సమీక్ష సమావేశం

### డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి





ధర్మపురి మార్చి 27(ప్రుదయం విలేకరి): పట్టణంలో గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన డైరెక్టర్లతో సంఘ కార్యాల యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం లో సంఘం జమ ఖర్చుల గురించి, రైతులకు పంట రుణాల మంజూరు గురించి,రబీ వరి ధాన్యం కొనుగోలు వంటి అంశాల పై చర్చించారు .అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుముల .లావణ్య లక్ష్మణ్ మొదటిసారి సహకార సంఘం సమావేశానికి హాజరు కాగా శ్రీకాంత్ రెడ్డి,సంఘం డైరెక్టర్లు వారిని శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింలు, పిఏసిఎస్ ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం,డైరెక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్, బలిజపెల్లి లింగన్న,జాజాల లక్ష్మీ,పెరుక రమేష్,కుమ్మరి రవి,నక్క రాజు, గుర్రాల పోషన్న,దాసరి రత్న, సహకార శాఖ అడాప్షన్ అధికారి బి రాము,సీఈఓ అయ్యోరీ రాజేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.


# మృతిని చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ ఎంపీపీ ప్రకాష్‌రావు.



ఖానాపురం మార్చి 27 ప్రుదయం ప్రతినిధి.మండల కేంద్రానికి చెందిన ఈనాడు విలేఖరి చలిగంటి కొమురయ్య ఇటీవలే మృతి చెందగా మృతుని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మృతుని తండ్రి చలిగంటి సాంబయ్య, గీతాంజలి డిజి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ కోలిశెట్టి పూర్ణచందర్ రావు, టిఆర్టియు మండల మాజీ అధ్యక్షుడు నెల్లూరి ప్రసాదరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, బిజెపి నాయకుడు తౌటి రమేష్, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కాస ప్రవీణ్ కుమార్, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు కోదాడలో ఉచిత వైద్య శిబిరం

### వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిఎంహెచ్ఓ కోటచలం




కోదాడ టౌన్ మార్చి 27(ప్రుదయం) కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో నేడు శుక్రవారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టూట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల సూపరింటెంటెంట్ డాక్టర్ దశరథ నాయక్ తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాట్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం పరిశీలించారు. గర్భాశయం, బ్రెస్ట్, లంగ్స్ ,జీర్ణాశయం సంబంధిత అవయవాలకు సోకే క్యాన్సర్ కు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ జయ మనోరి, డాక్టర్లు, శ్రీరంగం లక్ష్మణ్, వైష్ణవి, హెడ్ నర్స్ మంగమ్మ ఉన్నారు.

# సంకల్ప హాస్పిటల్ కోదాడ వారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



కోదాడ రూరల్ మార్చి 27(ప్రుదయం) సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండ గ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### మాజీ చైర్పర్సన్ సామినేని ప్రమీల.



కోదాడ టౌన్ మార్చి 27(ప్రుదయం) కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో భాగంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మహిళా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ఉన్న ఏకైక మహిళా ఎమ్మెల్యే, ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం యాదగిరి,పెండెం వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, మధార్, షఫీ , సుబ్బారావు, కోటిరెడ్డి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భౌతికశాస్త్ర జాతీయ సదస్సు




హనుమకొండ, మార్చి 27(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో 27-03-2025 న "ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్ సి ఐ ఎం ఎస్ ఎస్ ఈ ఈ -2025)" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ భౌతికశాస్త్రం ఆచార్యులు, అకుట్ అధ్యక్షులు ప్రొఫెసర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ శక్తి వనరులను అదాచేసే బ్యాటరీలు ,మైక్రో చిప్స్, పవర్ సేవింగ్ ఏ సీ లు ,బుల్లెట్ ట్రైన్స్ లాంటి ఆవిష్కరణలకు మెటీరియల్ సైన్స్ దోహద పడిందని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా కెడిసి ప్రిన్సిపాల్ డా. జి.రాజారెడ్డి మాట్లాడుతూ శక్తి వనరుల సంరక్షణ మరియు మానవ జాతి పురోభివృద్ధికి అవినాభావ సంబంధముందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సహజమైన ప్రకృతి ద్వారా ఉత్తేజితం చెంది విన్నూత్న పరిష్కార మార్గాల ద్వారా నూతన పరికరాలను సృష్టించి భావితరాల అవసరాలను తీర్చే మెటీరియల్ సైన్స్ అభివృద్ధికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. సదస్సు కన్వీనర్ %డ% అర్గనైజింగ్ సెక్రటరీ డా. పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ సదస్సు కొరకు 120 పరిశోధన పత్రాలు రావడం గర్వించదగినదని తెలియజేస్తూ సదస్సు రిపోర్ట్ అందించారు. సదస్సు నిర్వహణకు దిశా నిర్దేశం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ కు ,సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు . విశ్రాంత బౌతిక శాస్త్ర ఉపన్యాసకులు డా. శంకర్ నారాయణ సదస్సులో ప్రసంగిస్తూ ప్రకృతి ద్వారా స్ఫూర్తి పొంది వివిధ సాధనాలను సృష్టించి శక్తి వనరులను సంరక్షించు కోవాలని అన్నారు . తదనంతరం అతిథులను పుష్పగుచ్ఛం,శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు,పరిశోధకులు,ఔత్సాహికులు టెక్నికల్ సేషన్ లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. వారందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసారు. పోస్టర్ ప్రజెంటేషన్ లో ప్రతిభ కనబరచినవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. సహ సమన్వయ కర్త కవిత వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీనర్ శ్రీమతి ఈ. కవిత,ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా .సురేష్ బాబు,అకడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం. అరుణ,అధ్యాపకులు హెప్సిబా,ప్రవీణ్ కుమార్ ,సుజాత,మధు,యుగంధర్, సారంగపాణి,శ్రీనివాస్,రామకృష్ణారెడ్డి,రేణుక,సువర్ణరత్నమాల,సునీత,శ్రీలత,ఉదయశ్రీ,ప్రశాంతి,జ్యోతి, లక్ష్మీకాంతం,పద్మరాజు, రాంరెడ్డి,రమేశ్ కుమార్ ,రాజిరెడ్డి,రాజేశ్వరి,మమత,బాలరాజు,లకన్ సింగ్,సుభాషిణి,జ్యోతిర్మయి, రాజ్ కుమార్, మరియు బోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అరెస్టులు చేయడం అప్రజా స్వామికం



వెల్దండ: మార్చ్ 27 (ప్రు దయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులేనా అని బిఆర్ఎస్ నాయకులు పోలె అశోక్,మాజీ ఎంపీటీసీ,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో వెల్దండ పోలీస్ లు వారిని అరెస్ట్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య,సిరసనగండ్ల శేఖర్,అంజయ్య,సాయిలు,వెంకటయ్య,రవి,జగన్, తదితరులు ఉన్నారు

# బిజినెస్






## రూ.7,410 కోట్లతో మారుతి సుజుకి కొత్త ప్లాంట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ మారుతి సుజుకి భారత్‌లో తన మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల సామర్థ్యంతో హర్యానాలోని ఖరో?డాలో దీన్ని అందుబాటులోకి తేనుంది. ఇందుకోసం రూ.7,410 కోట్ల పెట్టుబడులను ఆ కంపెనీ బోర్డు ఆమోదించింది. ఇదే విషయాన్ని బుధవారం రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా మూడవ ప్లాంట్ నిర్మాణం చేయనున్నామని పేర్కొంది. 2024లో ఈ కంపెనీ 20 లక్షల పైగా వాహనాలను తయారు చేసి నూతన మైలురాయిని దాటింది. ఇందులో దాదాపు 60 శాతం హర్యానాలోని ప్లాంట్లలో తయారయితే, మిగిలిన 40 శాతం గుజరాత్ ప్లాంట్ నుంచి వచ్చాయని కంపెనీ తెలిపింది.

## టెల్కోలు మళ్లీ బాదొచ్చు..!

- రీచార్జ్ ధరలను పెంచొచ్చు
- ఇప్పటికే ఐదేళ్లలో ఆదాయం రెట్టింపు
- సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రిపోర్ట్




న్యూఢిల్లీ : టెలికం కంపెనీలు మరింత మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచే అవకాశం ఉందని సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. ఆయా సంస్థలు తమ వినియోగదారుల సగటు రెవెన్యూ (ఎఆర్‌పియు) పెంచుకునే ప్రణాళికలోఉన్నాయని వెల్లడించింది. ఇంతక్రితం 2019 డిసెంబర్, 2021 నవంబర్, 2024 జులైలో టారీఫ్‌లను పెంచిన విషయాన్ని గుర్తు చేసింది. చార్జీల పెంపునతో వినియోగదారులపై భారం పెరిగింది. మళ్లీ పెంచడం ద్వారా మరింత భారం పడనుందని విశ్లేషించింది. అధిక చార్జీల కారణంగా కంపెనీలకు ఆదాయం మరింత సమకూరనుందని పేర్కొంది. సెంట్రల్ రీసెర్చ్ రిపోర్ట్ ప్రకారం.. టెలికం రంగంలో పోటీ తీవ్రత తగ్గింది. పెట్టుబడి, కస్టమర్ డేటా వినియోగాన్ని పరిగణలోకి తీసుకుంటే పరిశ్రమ రాబడి తక్కువగా ఉందని మోతీలాల్ ఓస్వాల్ గతంలో చెప్పింది. ఈ క్రమంలో రాబోయే సంవత్సరాల్లో కంపెనీలు టారిఫ్ ధరలను మరింత పెంచనున్నాయి. కాగా.. శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించడానికి ఇప్పటికే ఎయిర్‌టెల్, రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియాతోనూ చర్చలు జరుపుతుంది. స్టార్‌లింక్ మార్కెట్‌లో నియంత్రణ అడ్డంకులు, ధరల కారణంగా భారత్‌లో సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

తగ్గిన మూలధన వ్యయాలు..

"గత ఐదేళ్లలో టెలికాం కంపెనీల ఆదాయం దాదాపు రెట్టింపు అయింది. కంపెనీల ఆదాయం మెరుగుపడుతోంది. నిర్వహణ ఖర్చుల స్థిరీకరణతో పాటు మార్జిన్స్ పెరుగుతున్నాయి. 5జి సేవలు వచ్చిన తర్వాత కంపెనీలు తమ మూలధన వ్యయాలను తగ్గించాయి. 4జి, 5జి వినియోగదారులు పెరుగుతున్న నేపథ్యంలో 2జి వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. రాబోయే ఐదారేళ్లలో ఈ సంఖ్య మరింత తగ్గనుంది. ప్రస్తుతం 25కోట్ల మంది 2జి సేవలను ఉపయోగిస్తున్నారు. ఈ విభాగంలో వొడాఫోన్ ఐడియా అత్యధికంగా 40శాతం, ఎయిర్‌టెల్‌కు 23శాతం వాటా ఉంది. ఇటీవల ఇంటర్నేషనల్ రోమింగ్, ఒటిటి సబ్‌స్క్రిప్షన్ వంటి సేవలు సైతం గణనీయంగా పెరిగాయి." అని సెంట్రమ్ రీసెర్చ్ పేర్కొంది. గతేడాది జులైలో భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా దాదాపు 28 శాతం వరకు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. మరోమారు పెంచడమంటే వినియోగదారులపై తీవ్ర భారం మోపడమేననే ఆందోళనలు వ్యక్తం అవుతోన్నాయి.

## ఫోన్‌పేలో కొత్త వాహనాలకు బీమా



న్యూఢిల్లీ : కొత్త వాహనాలకు బీమాను అందిస్తున్నట్లు ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక ఫోన్ పే తెలిపింది. కొత్తగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల కొనుగోలు చేస్తున్న వాహనదారుల కోసం ఇన్సూరెన్స్ ఆఫర్‌ను ఆవిష్కరించినట్లు పేర్కొంది. సరసమైన ధరకే, ఆన్‌లైన్‌లోనే ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. డీలర్‌షిప్ ధరలతో పోలిస్తే టూ-వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.4,000 వరకు, ఫోర్ వీలర్ ఇన్సూరెన్స్‌పై రూ.40,000 వరకు ఆదా చేయవచ్చని ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సిఇఒ విశాల్ గుప్తా తెలిపారు.

## మనిషి వధ కన్నా దారుణం పెద్ద ఎత్తున చెట్ల నరికివేత:సుప్రీం కోర్టు

అధిక సంఖ్యలో చెట్లను నరికివేయడం మనుషులను చంపడం కన్నా దారుణం అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అక్రమంగా నరికిన ప్రతి చెట్టుకు లక్ష రూపాయలు వంతున ఒక వ్యక్తికి కోర్టు జరిమానా విధించింది. రక్షిత తాజ్ ట్రెపీజియం జోన్‌లో 454 చెట్లను నరికిన ఒక వ్యక్తి అభ్యర్థనను న్యాయమూర్తులు అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం తిరస్కరిస్తూ ఆ వ్యాఖ్య చేసింది. 'పర్యావరణం విషయంలో ఎటువంటి కనికరమూ ఉండరాదు. పెద్ద సంఖ్యలో చెట్లను కూల్చివేయడం ఒక మనిషిని వధించడం కన్నా హీనం' అని బెంచ్ పేర్కొన్నది. ఎటువంటి అనుమతీ లేకుండా నిర్దాక్షిణ్యంగా నరికివేసిన 454 చెట్లను తిరిగి పెంచడానికి లేదా అవి కల్పించిన హరిత వాతావరణాన్ని తిరిగి సృష్టించడానికి ఎంత లేదన్నా 100 సంవత్సరాలు పడతాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మథుర వృందావన్‌లోని దాల్మియా ఫార్మ్‌లో శివ్ శంకర్ అగర్వాల్ అనే వ్యక్తి 454 చెట్లను నరికినందుకు చెట్టుకు రూ. 1 లక్ష వంతున జరిమానాను సిఫార్సు చేసిన కేంద్ర సాధికార కమిటీ (సిఇసి) నివేదికను సర్వోన్నత న్యాయస్థానం ఆమోదించింది. అగర్వాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఆయన తన తప్పిదాన్ని అంగీకరించారని చెప్పగా, జరిమానా మొత్తాన్ని తగ్గించేందుకు కోర్టు నిరాకరించింది. సమీప ప్రదేశంలో మొక్కలు నాటడానికి అగర్వాల్‌ను అనుమతించాలని కోర్టు ఆదేశించింది. ఆయన ఆ పని చేసిన తరువాతే ఆయనపై దాఖలైన కోర్టు ధిక్కారం పిటిషన్‌ను పరిష్కరిస్తామని కోర్టు స్పష్టం చేసింది. తాజ్ ట్రెపీజియం జోన్ లోపల అడవి కాని భూమిలో, ప్రైవేట్ భూముల్లో చెట్ల నరికివేతకు ముందస్తు అనుమతి పొందే నిబంధనను తొలగించిన తన 2019 ఉత్తర్వును కూడా సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేసింది.

## విద్యుత్ మాయాజాలం

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపింది. కూటమి పార్టీలు, చంద్రబాబు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన 9 నెలలలో చార్జీలు పెంచలేదని, రాబోయే నాలుగేళ్లు భారం వెయ్యబోమని చంద్రబాబు నమ్మబలుకుతున్నారు. ఇది పచ్చి అబద్ధం. గత తొమ్మిది నెలల్లో రెండు దఫాలుగా రూ.15,485 కోట్ల విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు షరతులకు లొంగి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం 1998 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు పెట్టింది. విద్యుత్ సంస్థలను మూడు ముక్కలు చేశారు. ఉత్పత్తి రంగంలో ప్రైవేటు సంస్థలను దించారు. విద్యుత్ చార్జీలు చెల్లించిన సంవత్సరం లేదా ఐదు సంవత్సరాల తర్వాత లెక్కలు చూసి, ఆదాయం కంటే ఖర్చులు పెరిగితే ఆ తేడాని జనం నుండే వసూలు చేసే సర్దుబాటు చార్జీల విధానాన్ని ఆనాడు ప్రవేశపెట్టారు. వాటినే ట్రూ అప్, ఆ తర్వాత సర్దుబాటు చార్జీలు (ఫ్యూయల్ పవర్ పర్చేజింగ్ కాస్ట్ ఎడ్జస్ట్‌మెంట్-ఎఫ్.పి.పి.సి.ఎ)గా పిలుస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీలను ఐదు సంవత్సరాలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి లెక్కించి ఆ భారం మొత్తాన్ని నెల నెలా బిల్లులలో కలిపి వసూలు చేస్తున్నారు. ఈ సర్దుబాటు చార్జీల విధానమే ప్రమాదం. అసలు కంటే కొసరు ఎక్కువప్రతి ఒక్కరి నెల విద్యుత్ బిల్లులు పరిశీలిస్తే కూటమి ప్రభుత్వ బండారం బట్టబయలవుతుంది. బిల్లులలో నెలసరి వాడుకున్న విద్యుత్ యూనిట్లు, దానిపై వసూలు చేస్తున్న ఎనర్జీ చార్జీలు ఉంటాయి. నివాసాలకు యూనిట్ రూ.1.90 పైసల నుండి స్లాబు ప్రకారం పది రూపాయల వరకు వసూలు చేస్తారు. నివాసం కాని షాపులు, ఇతర సంస్థలకు అధిక స్లాబులు ఉంటాయి. ఈ చార్జీలలో పెద్ద మార్పులు లేవు. కానీ బిల్లులు మాత్రం పెరుగుతున్నాయి. ఇందులోనే మోసం ఉంది. అసలు చార్జీల కంటే కొసరు చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఆలస్యమైందనే సాకుతో రూ.25 సర్ చార్జీలు, ఇంకా ఆలస్యమైతే కనెక్షన్ తొలగించినట్లు రాసుకొని మళ్లీ రీకనెక్షన్ చార్జీలు%ొ%ఇవన్నీ వసూలు చేస్తున్నారు. మరోవైపు గత 32 నెలల నుండి 2014-19లో వినియోగించుకున్న విద్యుత్‌పై ట్రూ అప్ చార్జీలు వసూలు చేస్తున్నారు. మరో 4 నెలలు అవి కొనసాగుతాయి. ఇవి కాకుండా 2022-23, 2023-24 సంవత్సరాల్లో కట్టిన బిల్లులపై మళ్ళీ అదనంగా సర్దుబాటు చార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా వేశారు. అది బిల్లుల్లో కలుపుతున్నారు. 2026 నవంబర్ వరకు ఇవి కొనసాగుతాయి. ప్రతి నెలా గత నెలలో వాడిన కరెంటుపై యూనిట్‌కి 40 పైసలు చొప్పున మరుసటి నెలలో మరొక సర్దుబాటు చార్జి వసూలు చేస్తున్నారు. దీనికి తోడు విద్యుత్ సుంకం (ఎలక్ట్రిసిటీ డ్యూటీ) వసూలు చేసి ప్రభుత్వం ఖజానా నింపుకుంటున్నది. ఒక్కొక్క యూనిట్‌కి ఆరు పైసలు వసూలు చేస్తున్నారు. నివాసం కాకుండా చిన్నా చితక వ్యాపారాలేగాక పెద్ద సంస్థలకు కూడా ఇప్పటి దాకా వసూలు చేస్తున్న యూనిట్‌కు 6 పైసలను ఒకేసారి 100 పైసలకు సుంకం పెంచారు. వైసిపి ప్రభుత్వం ఈ రకంగా పెంచితే కోర్టు నిలుపుదల చేసింది. కూటమి ప్రభుత్వం చట్ట సవరణ చేసి 100 పైసలు వసూలు చేయటానికి చట్టబద్ధత కల్పించింది. అంటే విద్యుత్ సుంకం ఒకే సారి 15 రెట్లు (1566 శాతం) పెంచింది. వేల కోట్లు దండుకుంటున్నది. ఇదే కాకుండా ప్రతి ఇంటిలో తనిఖీలు చేసి ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు, ఇతర గృహోపకరణాలు అదనంగా ఉన్నాయని సాకు చెప్పి అదనపు లోడ్ పేరుతో వేల రూపాయలు జనం నెత్తిన అదనపు లోడ్ చార్జీలు వసూలు చేయటం నిత్యకృత్యంగా మారింది. దానికి ఇప్పుడు రాయితీ ప్రకటించి, స్వచ్ఛందంగా మీరే వెళ్లి దరఖాస్తు పెట్టుకుని 50 శాతం కడితే చాలని ఇంకొక నాటకానికి ప్రభుత్వం తెరదీసింది. రైల్వేలు వాడే కరెంటు చార్జీలు పెంచడంతో రైల్వే ప్రయాణికులపై భారం పడింది. పరిశ్రమలలో తయారయ్యే సరుకుల ధరలూ పెరిగాయి. స్థానిక సంస్థలలో మంచినీరు, డ్రైనేజి, వీధిలైట్లపై కరెంటు చార్జీలు పెంచడంతో స్థానిక సంస్థలలో మళ్లీ పన్నులు పెంచుతున్నారు. విద్యుత్ ప్రత్యక్ష భారాలేగాక, పరోక్ష భారాలూ ఎన్నో వున్నాయి. విద్యుత్ భారాలు భరించలేక కొన్ని పరిశ్రమలు మూతబడుతున్నాయి. ఉపాధి దెబ్బతింటున్నది. అభివృద్ధి మందగిస్తున్నది. చార్జీలు పెంచలేదని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం, నియంత్రణ మండలి, అధికారులు అందరూ నమ్మబలుకుతున్నారు. గత సంవత్సరాలలో వాడుకున్న విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచి వసూలు చేయడం కాదా! కానీ ముక్కలు ముక్కలుగా దొంగ చాటున ప్రజల కళ్ళుగప్పి రకరకాల పేర్లతో జనం జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇది నూతన దోపిడీ. ప్రజలను మభ్యపరిచే కుట్ర. భారాలు లేవంటూనే ప్రజల ముక్కు పిండి వసూలు చేసే కుతంత్రం. ప్రజలు వీటిని గమనించి తిప్పికొట్టాలి. ముందుంది మొసళ్ళ పండగఇంతటితో ఆగలేదు. భవిష్యత్తులో మరిన్ని భారాలు పడనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి విద్యుత్ కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆదేశాలు ఇచ్చింది. మోడీకి, కేంద్రానికి లొంగి గత వైసిపి ప్రభుత్వం షరతులకు లొంగింది. ఆ విధానాలనే టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అదానీ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగింపు గత ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు ప్రతిఘటించారు. ఎన్నికలలో ఎజెండాగా మారింది. తాత్కాలికంగా పంపు సెట్లకు మీటర్ల బిగింపు ఆగింది. కానీ కార్యాలయాలకు కూటమి సర్కార్ స్మార్ట్ మీటర్లు బిగించింది. ఆ తరువాత చిన్న, మధ్యతరగతి వ్యాపారులు మొదలు అన్ని సంస్థలకు మీటర్లు బిగిస్తున్నది. తదుపరి 200 యూనిట్ల పైన వినియోగించే గృహాలన్నింటికీ ఈ మీటర్లు బిగిస్తారు. ఆ తదుపరి ప్రతి ఇంటికి మీటర్ బిగిస్తారు. ఇవన్నీ అదాని సంస్థకు చెందిన మీటర్లే. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టాలని పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చారు. హైకోర్టులో టిడిపి నేతలు కేసు వేశారు. అదే కూటమి ప్రభుత్వం నేడు శరవేగంగా మీటర్లు బిగిస్తోంది. ఈ మీటర్ పేరుతో ప్రజలకు ఉరి తాళ్లు బిగిస్తున్నారు. సెల్ ఫోన్ తరహాలో ఈ మీటర్ ద్వారా ముందస్తుగా (ప్రీపెయిడ్) కార్డు వేసుకోవాలి. కొనుగోలు చేసిన విద్యుత్ వినియోగం ముగిసేలోపే మళ్ళీ రీచార్జ్ చేయించుకోవాలి. అంటే బిల్లులు ముందే చెల్లించాలి. ఎంత రేటు వేస్తారో మనకే తెలియదు. ఇంటికి వచ్చి రీడింగ్ చూడాల్సిన అవసరం లేదు. అంతా కేంద్రీకృతంగా అదాని కంపెనీ ప్రతి ఇంటికి కరెంట్ బిల్లు వసూలు చేస్తుంది. తక్షణమే ప్రీపెయిడ్ పద్ధతి రాకపోయినా మీటర్ల బిగింపు అంతా పూర్తయిన తర్వాత ఈ విధానం అమలు చేస్తారు. ఈ మీటర్ రేటు రూ.10 వేల పైనే ఉంటుంది. దీనిని 93 నెలల్లో, వాయిదాల పద్ధతిలో బిల్లులో కలిపి వసూలు చేస్తారు. ప్రభుత్వం తాజాగా 'టైమ్ ఆఫ్ ది డే' (టి.ఒ.డి) పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం కరెంటు అధికంగా వాడే సమయంలో యూనిట్‌కు అధిక రేటు వసూలు చేసే విధానం అమలు ముందుగా వ్యాపార సంస్థలకు ప్రారంభిస్తున్నారు. ఆ తర్వాత గృహాల నుంచి వసూలు చేస్తారు. సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు యూనిట్‌కు అదనంగా రూపాయి, రెండు రూపాయలు చెల్లించాలి. 24 గంటలను నాలుగు భాగాలుగా విభజించి, రకరకాల రేట్లు వసూలు చేస్తారు. వేసవి ఇతర సీజన్లలో మరింత రేట్లు ఎక్కువ ఉంటాయి. ఈ స్మార్ట్ మీటర్లు గంటగంటకు రీడింగ్ తీస్తాయి. ఏ సమయంలో, ఎంత రేటు ఉంటే అంతా మన బ్యాలెన్స్‌లో కట్ అయిపోతుంది. ఇదంతా దశలవారీగా చేస్తాయి. ప్రజలలో ప్రతిఘటన రాకుండా ముక్కలుగా అమలు చేస్తున్నారు. చారీలు పెంచలేదంటూనే ప్రజలను దోపిడీ చేయడానికి పాలకులు అనుసరిస్తున్న కుట్రలను గమనించాలి. తిలా పాపం తలా పిడికెడు? ఈ భారాలకు కారణం ఏమిటి? ప్రత్యామ్నాయం లేదా? కేంద్రంలో, రాష్ట్రంలో ఇప్పటివరకు పాలించిన పాలకుల విధానాలే ఈ భారాలకు మూలం. కేంద్రంలో మోడీ సర్కార్ విద్యుత్ రంగంలో దోపిడీని మరింత తీవ్రం చేసింది. కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలు తీసుకువస్తోంది. విద్యుత్ రంగాన్ని అదాని, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు కట్టబెడుతోంది. సబ్సిడీలను కుదిస్తోంది. ఉచిత విద్యుత్‌కు ఎసరు పెడుతున్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అదే దారిలో నడిచింది. నేడు టిడిపి కూటమి సర్కార్ మరింత దూకుడుగా సాగుతోంది. ఈ సంస్కరణకు తానే ఆద్యుడినని చంద్రబాబు పదేపదే చెబుతుంటారు. సంస్కరణల ద్వారా చౌకైన, నాణ్యమైన, నిరంతరాయమైన విద్యుత్తు లభిస్తుందని నమ్మబలికారు. 25 ఏళ్ల అనుభవం చూస్తే ఈ సంస్కరణలు విఫలమయ్యాయి. చార్జీలు తగ్గకపోగా మరింత పెరిగాయి. విద్యుత్ ఉత్పత్తి చేసే బడా కంపెనీలతో పాలకులు అధిక రేట్లతో, దీర్ఘకాలం పాటు సాగే ఒప్పందాలను (పి.పి.ఎ) చేసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, ఇంధనం, రవాణా అన్నీ కార్పొరేట్ కంపెనీల చేతిలో ఉన్నాయి. వారు అడ్డగోలుగా రేట్లు పెంచి విద్యుత్ భారాలకు కారకులవుతున్నారు. కరెంటు కోతలు, కొరత పేరుతో బహిరంగ మార్కెట్లో అప్పటికప్పుడు విద్యుత్ అధిక రేట్లు పెట్టి స్వల్పకాలిక కొనుగోళు చేసి రూ.వేల కోట్లు పాలకులు, ఉన్నతాధికారులు, బడా కంపెనీలు దండు కుంటున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు మొదలు మొత్తం సామాగ్రి రేట్లు పెంచేసి భారీ అవినీతికి పాల్పడుతున్నారు. ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ కొనుగోలు చేసి ప్రభుత్వ థర్మల్ కేంద్రాలను మూత వేస్తున్నారు. ఉత్పత్తి తగ్గిస్తున్నారు. ఈ భారం ప్రజలపైనే వేస్తున్నారు. సోలార్, పవన ఇతర సాంప్రదాయేతర విద్యుత్ అంటూ అడ్డగోలు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత వైసిపి ప్రభుత్వం మోడీ ఒత్తిళ్లకు లొంగి రాష్ట్రంలో వ్యవసాయానికి అవసరమైన మొత్తం 7వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ అదాని సంస్థ నుండి కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెకీ) ద్వారా కొనుగోలుకు 25 సంవత్సరాల ఒప్పందం చేసుకుంది. ఆనాటి వైసిపి ప్రభుత్వ పెద్దలకు రూ.1750 కోట్లు లంచాలు ఇచ్చి ఈ ఒప్పందం చేసుకున్నట్లు సాక్ష్యాధారాలతో అమెరికా కోర్టులలో విచారణ జరుగుతున్నది. రూ.1.99 పైసలకు దొరికే సోలార్ విద్యుత్తును రూ.2.49 పైసలకు 25 ఏళ్లు అదే రేటు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం దుర్మార్గం. పైపెచ్చు రాజస్థాన్‌లో తయారయ్యే విద్యుత్ రాష్ట్రానికి చేరుకోవటానికి ట్రాన్స్‌మిషన్, ఇతర అదనపు చార్జీలు పడతాయి. దీనివలన పాతికేళ్లలో లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల భారం జనం మీద పడుతుందని స్వయంగా చంద్రబాబు శ్వేత పత్రంలో ప్రకటించారు. కానీ ఇంత అవినీతి జరిగినా బహిరంగంగా, వెల్లడవుతున్నా కూటమి, చంద్రబాబు ఒప్పందం రద్దు చేయబోమని నిస్సిగ్గుగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గుతుందని, పెనాల్టీ చెల్లించవలసి వస్తుందని సాకులు చెబుతున్నారు. ఈ ఒప్పందం చెల్లదని ఈనాటి ఆర్థిక మంత్రి కేశవ్ ఆనాడు కోర్టులో కేసు వేశారు. అదే ఒప్పందాన్ని నేడు జగన్ అవినీతిని కాపాడుతున్నారు. మోడీ, అదానితో కుమ్మక్కు అవటంలో టిడిపి, జనసేన, వైసిపి అందరిదీ ఒకటే దారి. ప్రజలను వంచించటంలో వీరందరిదీ ఒకటే మాట. ఇదే కాదు హిందూజా అనే బడా కంపెనీకి విద్యుత్తు ఉత్పత్తి చేయకుండానే 1200 కోట్ల రూపాయలు అడ్డగోలుగా వైసిపి ప్రభుత్వం చెల్లించింది. చంద్రబాబు, పవన్ నోరు మెదపడం లేదు.

యాక్సిస్ అనే సంస్థ నుండి యూనిట్‌కు రూ.4.60 చెల్లించే సోలార్ విద్యుత్ కొనుగోలుకు తాజా ఒప్పందానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు మార్పు!



తిరువనంతపురం: కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.



## 2,000 వీసా దరఖాస్తుల రద్దు

వాషింగ్టన్ : 2,000 వీసా దరఖాస్తులను రద్దు చేస్తున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ప్రకటించింది. ఈ దరఖాస్తులన్నీ బాట్స్( ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్) నుండి వచ్చాయని పేర్కొంది. తమ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్సర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనున్నట్లు రాయబార కార్యాలయం పేర్కొంది. అనుబంధ ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను కూడా నిలిపివేస్తున్నట్లు తెలిపింది."భారత్‌లోని బాట్స్ నుండి వచ్చిన సుమారు 2,000 వీసా అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. మా షెడ్యూలింగ్ విధానాలను ఉల్లంఘించే ఏజెంట్లు, ఫిక్సర్‌ల పట్ల కఠినంగా వ్యహరిస్తాం. వెంటనే అమల్లోకి వచ్చేలా ఈ అపాయింట్‌మెంట్‌లను రద్దు చేస్తున్నాం. ఖాతాల షెడ్యూలింగ్ అధికారాలను నిలిపివేస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది.

## వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎం.కె స్టాలిన్

చెన్నై : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. నేడు ఆయన ఈ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీవల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం



హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నాము' అని ఆయన అన్నారు.

వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు.

ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటులో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

## ట్రంప్ టారిఫ్ లపై జపాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు

టోక్యో: ఆటోమొబైల్ దిగుమతులపై 25% సుంకం విధించాలన్న వాషింగ్టన్ ప్రకటనను ఎదుర్కోవడంలో జపాన్ "అన్ని రకాలుగా" పరిశీలిస్తుందని ఆ దేశ ప్రధాన మంత్రి షిగెరు ఇషిబా గురువారం అన్నారు. దిగుమతి చేసుకున్న కార్లు, తేలికపాటి ట్రక్కులపై 25% సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. రెండోసారి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన ఆయన ప్రారంభించిన ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని విస్తృతం చేశారు. టారిఫ్(సుంకాలు)లపై ప్రధాని ఇషిబా మాట్లాడుతూ%%% అమెరికాలో గణనీయమైన మొత్తంలో జపాన్ పెట్టుబడులు పెడుతోందని, ఇది ఉద్యోగాలను కూడా సృష్టిస్తోందని పేర్కొన్నారు. అమెరికాలో అతిపెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్న దేశంగా జపాన్ ఉందని



తెలిపారు. కాబట్టి అన్ని దేశాలకు ఏకరీతి సుంకాలను వర్తింపజేయడంతో తాము ఆశ్చర్యపోతున్నామని తెలిపారు.అమెరికాకు ఆటో ఎగుమతులపై ఆధారపడిన జపాన్ ఆర్థిక వ్యవస్థపై ఈ చర్య తీవ్ర దెబ్బను చూపుతుందని విశ్లేషకులు అంటున్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, 2024లో జపాన్ అమెరికాకు చేసిన మొత్తం ఎగుమతుల్లో ఆటోమొబైల్స్ 28.3% ఉన్నాయి. అన్ని వస్తువుల ఎగుమతులలో ఇదే అత్యధిక శాతంగా ఉంది.

## స్వదేశీ ఆయుధాల కోసం రూ.6,900 కోట్లతో ఒప్పందాలు




ఢిల్లీ: భారత సైన్యం యొక్క కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడానికి భారత్ ఫోర్జ్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం ఢిల్లీలో దాదాపు రూ. 6,900 కోట్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 52 క్యాలిబర్ అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్స్ (ఎటిఎజిఎస్) మరియు హై-మొబిలిటీ 6ఐ6 గన్ టోయింగ్ వాహనాల సేకరణ కోసం ఈ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ సంతకంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 25లో ఇప్పటివరకు మూలధన సేకరణ కోసం మంత్రిత్వ శాఖ రూ 1.40 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలను పొందిందని ఒక ప్రకటనలో తెలిపింది.

సెక్రటేరియట్ భవనంలోని సౌత్ బ్లాక్‌లో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఎటిఎజిఎస్ ను భారత్ ఫోర్జ్, టిఎఎస్ఎల్ భాగస్వామ్యంతో పూణేలోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) యొక్క ప్రయోగశాల అయిన ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఎఆర్‌డిఈ) దేశీయంగా రూపొందించి అభివృద్ధి చేసింది.ఒప్పందంపై సంతకం చేసిన సందర్భంగా,

ఈ ప్రాజెక్టును అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన పూణేలోని ఎఆర్‌డిఈలోని ఎటిఎజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేసిన అపారమైన సహకారానికి గుర్తింపుగా ఆయనను రక్షణ కార్యదర్శి సత్కరించారని మంత్రిత్వ శాఖ ప్రకటన తెలిపింది.

## అమెరికా ఆటో టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి



టొరంటో : అమెరికా ఆటోలపై విధించిన టారిఫ్‌లపై కెనడా ధ్వజమెత్తింది. ఈ టారిఫ్‌లు తమ దేశంపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. "అమెరికా టారిఫ్‌లు మా దేశంపై ప్రత్యక్ష దాడి, మా కార్మికులను రక్షించుకుంటాం, మా కంపెనీలను రక్షించుకుంటాం, మా దేశాన్ని రక్షించుకుంటాం" అని ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. అయితే ప్రతీకార చర్యలకు ముందు ట్రంప్ ఉత్తర్వులను పరిశీలించాల్సివుందని అన్నారు. ఇది అన్యాయమని దుయ్యబట్టారు. మందస్తుగా 1.4 బిలియన్ డాలర్ల 'వ్యూహాత్మక ప్రతిస్పందన నిధి'ని ప్రకటించారు. ఈ నిధి ట్రంప్ విధించే సుంకాల వలన ప్రభావితమైన కెనడా ఆటో ఉద్యోగాలను కాపాడుతుందని అన్నారు.ఆటోలు కెనడా రెండవ అతిపెద్ద ఎగుమతిగా ఉన్నాయని, ఈ పరిశ్రమలతో 1,25,000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుండగా, సుమారు 5,00,000 మందికి సంబంధిత పరిశ్రమలలో పరోక్షంగా ఉపాధి కలుగుతోందని అన్నారు. కెనడా ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. అమెరికా సంబంధాలపై ప్రత్యేక కేబినెట్ గురువారం సమావేశం కానుంది. ఈ కమిటీకి అధ్యక్షత వహించేందుకు ఎన్నికల ప్రచారాన్ని వీడి తాను ఒట్టావాకు వెళ్లనున్నానని అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ఆటో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి శాశ్వతమని అన్నారు.


ట్రంప్ గతంలోనూ మెక్సికో , కెనడాల నుండి దిగుమతులపై అమెరికా వాహన తయారీదారులకు కొత్త సుంకాలపై ఒక నెల మినహాయింపు ఇచ్చిన సంగతి తెలిసిందే. రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యయుద్ధానికి తెరతీశారు. పొరుగు దేశాలపై

కొత్త సుంకాలు విధిస్తూ అనిశ్చితిని పెంచుతూనే ఉన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ .. పోలీస్ సిబ్బందికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీస్ సిబ్బంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఈప్రాంతంలో పోలీసుల ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ (ఎస్ఒజి) ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ చేపడుతున్నారని అన్నారు.హీరానగర్ సెక్టార్‌లో ఆదివారం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి సుమారు 30 కి.మీ దూరంలో ఉన్న రాజీబాగ్‌లోని ఘాటి జుతానా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇరువైపుల నుండి కాల్పులు కొనసాగుతున్నాయని అన్నారు. పోలీస్ సిబ్బంది గాయపడ్డారని, మరింత సమాచారం తెలియాల్సి వుందని అన్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సమయం : సంజయ్ రౌత్



న్యూఢిల్లీ : లోక్‌సభలో స్పీకర్ తనను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని స్పీకర్ తీరుపై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ బుధవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ స్పందించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని సభలో మాట్లాడేందుకు స్పీకర్ అనుమతించకపోతే ఏమనుకోవాలి. ప్రస్తుతం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన సమయం. ప్రతిపక్షాన్ని నోరు మూయించాల్సి వస్తే పార్లమెంటును మీరెందుకు నిర్వహిస్తున్నారు? అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్షం ప్రజాస్వామ్య స్వరం.

మీరు ఆ స్వరాన్ని అణచివేస్తే.. ఏదో ఒకరోజు మీరే పార్లమెంటుకు తాళం వేస్తారు అని సంజరురౌత్ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## యుద్ధాన్ని ఆపండి' : గాజా వీధుల్లో ప్రజాందోళన

గాజా : ఇజ్రాయిల్ దురాక్రమణ మళ్లీ తీవ్రమవుతున్న గాజాలో యుద్ధాన్ని ముగించాలని డిమాండ్ చేస్తూ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో వందలాది మంది నిరసన తెలుపుతున్న వీడియో వైరల్ అవుతుంది. నిరసనకారులు హమాస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "యుద్ధాన్ని ఆపండి.. మాకు ఆహారం కావాలి.. మాకు శాంతి కావాలి.. హమాస్ నుండి బయటపడండి.. మా పిల్లల రక్తం విలువైనది" వంటి నినాదాలను లేవనెత్తారు. బాంబు దాడులు, హత్యలు, పారిపోయే జీవితంతో తాము విసిగిపోయామని నిరసనకారులు చెప్పారు. ఈ నిరసన ఇజ్రాయిల్, హమాస్, పాలస్తీనా అథారిటీ మరియు చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న అరబ్ దేశాలకు వ్యతిరేకంగా జరిగింది. టెల్ అవీవ్‌తో సహా ఇజ్రాయిల్‌లో, ప్రభుత్వం మరియు ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాపై వైఖరికి వ్యతిరేకంగా తరచుగా నిరసనలు జరుగుతున్నాయి.దాడిని తీవ్రతరం చేస్తున్నప్పుడు గాజాలోని జైటౌన్, టెల్ అల్ హవా వంటి ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయమని ఇజ్రాయిల్ సైన్యం కోరింది. ఈ ప్రాంతం నుండి సైన్యంపై క్షిపణి దాడి జరిగిందని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించారు.మిగిలిన 59 మంది బందీలను హమాస్ విడుదల చేసే వరకు దాడి కొనసాగుతుందని ఇజ్రాయిల్ హెచ్చరించింది.

అయితే, ఇజ్రాయిన్యం ద్వీపకల్పం నుండి పూర్తిగా ఉపసంహరించుకునే వరకు బందీ పరిస్థితి ఉండదనే దాని మునుపటి వైఖరికి హమాస్ కట్టుబడి ఉంది. బుధవారం గాజాలో ఇజ్రాయిల్ దాడిలో 38 మంది మరణించారు.

# చక్కని ఆరోగ్యం

## ఇందుకే, ఆవ గింజలను తినడం మంచిదని అంటారు!



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఆవగింజలను హిందీలో 'సార్సో' అని కూడా పిలుస్తారు ఇది సుమారుగా 5000 సంవత్సరాల క్రితం నుండి ఉన్నాయి. వీటిని ఎక్కువగా భారతీయ వంటకాలలో ఉపయోగిస్తారు. ఇది తెలుపు, నలుపు, గోధుమ రంగులలో మనకు అందుబాటులో ఉంది. ఈ వ్యాసంలో, ఆవగింజలను వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మేము రాశాము. ఆవగింజలు ఘాటుతో పాటు వెచ్చని ఉష్ణమును కూడా కలిగి ఉంటాయి, వీటిని వంటకాలలో ఉపయోగించడం వల్ల వేరువేరు రుచులను కలిగిస్తాయిఇవి ఆరోగ్య ప్రోత్సాహకమైన గ్లూకోసినోలేట్ అనే సిద్ధమైన సమ్మేళనమును కలిగి ఉంటుంది, ఇది విత్తనాలు ఉన్న ఎంజైమ్ ద్వారా ఐసోథియోసైనేట్లోకి విచ్ఛిన్నమవుతుంది. ఈ సమ్మేళనాలు కఠినమైన రుచిని మనకు అందిస్తుంది. అంతేకాక, ఈ కాంపౌండ్స్ ముఖ్యంగా పెద్దప్రేగులో, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిలిపివేయవచ్చని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ ఆవగింజలు ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం, మాంగనీస్, మెగ్నీషియం, విటమిన్ %దీ%1, ఫాస్ఫరస్, కాల్షియం, ప్రొటీన్, డైటరీ ఫైబర్ %ు% జింక్ వంటి వాటికి అద్భుతమైన మూలముగా ఉంది. ఆవగింజలను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం !ఆవగింజలను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు 1. మీ బరువును తగ్గిస్తుంది :-మన బరువు తగ్గడానికి ఆవగింజలు చాలా మంచివి ఎందుకంటే, అవి తక్కువ కెలరీలను కలిగి ఉంటాయి. 1 టేబుల్ స్పూన్ ఆవగింజలలో 32 కేలరీలను మాత్రమే కలిగి ఉంటుంది. ఇతర మసాలా దినుసుల కంటే వీటితోనే కొంచెం తక్కువ మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. 1 టేబుల్ స్పూన్లో సుమారు 1.8 గ్రాముల కార్బోహైడ్రేట్లను మాత్రమే కలి ఉంటాయి, ఇవి మీ బరువును తగ్గించడానికి బాగా ఉపయోగకరంగా ఉంటాయి. 2. సెలీనియం %ు% మెగ్నీషియములు, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలుగా పనిచేస్తాయి :-ఆస్తమా %ు% రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి తీవ్ర రుగ్మతలను తగ్గించడానికి ఈ పోషక పదార్థం సమర్థవంతంగా పనిచేస్తుంది. ఈ గింజలలో ఉండే మెగ్నీషియం, రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది, మెనోపాజ్ మహిళల్లో సాధారణ నిద్రను తిరిగి ప్రేరేపిస్తుంది, మరియు పార్శ్వపు నొప్పి (మైగ్రేన్) యొక్క తీవ్రతను తగ్గిస్తుంది. 3. సోరియాసిస్ను నివారిస్తుంది :-సోరియాసిస్ అనేది ఒక క్రిటికల్ ఇన్ఫ్లమేటరీ ఆటో ఇమ్యూన్ వ్యాధి. ఆవగింజలు సోరియాసిస్కు సంబంధించిన మంట %ు% గాయాలకు చికిత్స చేస్తాయి. ఈ గింజలతో మీరు వాడే మందులను తీసుకోవడం వల్ల సూపర్ ఆక్సైడ్ డిస్మ్యుటస్, గ్లూటాతియోన్ పెరాక్సిడేస్ %ు% ఉత్ప్రేరకమైన ఎంజైములు సోరియాసిస్తో సహా ఏ అనారోగ్య కారకాల నుంచి రక్షణను అందివ్వడమే కాకుండా చికిత్సను కూడా చేస్తుంది. 4. శ్వాసకోశ వ్యాధుల నుండి ఉపశమనం :-ఈ ఆవగింజల వల్ల కలిగే మరొక ప్రయోజనం ఏమిటంటే జలుబును %ు% ఫ్లూ మీద ప్రభావాన్ని చూపుతుంది. ఈ గింజలు వాయునాళాలకు అడ్డుగా ఉన్న శ్లేష్మమును తొలగించడంలో సహాయపడుతుంది. ఒకవేళ మీరు శ్వాసకోశ సమస్యలను కలిగి ఉంటే, ఆవగింజలను నమలడం ద్వారా వెలువడే తాపము మీ సమస్యను వేగంగా నయం చేస్తుంది. 5. జీర్ణక్రియను పెంపొందిస్తుంది :-ఈ గింజలు ఫైబర్కు మంచి మూల వనరుగా ఉంది, ఇవి జీర్ణక్రియను %ు% జీర్ణ-సంబంధిత సమస్యలను మెరుగుపరుస్తాయి. ఇందులో కరిగే గుణాన్ని కలిగి ఉన్న ఫైబర్ మీ ప్రేగుల కదలికలను మెరుగుపరచి మలబద్ధక సమస్య నుంచి మిమ్మల్ని దూరంగా ఉంచడమే కాకుండా మీ శరీర జీవక్రియ మొత్తమును పెంపొందిస్తుంది. 6. మెనోపోజల్ లక్షణాల నుండి ఉపశమనం :-ఋతుస్రావం నిలిచిపోయిన సమయంలో ఆవగింజలను తినడం వల్ల మహిళలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో ఎముకలకు నష్టం వాటిల్లే అవకాశం సర్వసాధారణంగా ఉంటుంది. ఈ ఆవగింజలు, శరీరంలోని కాల్షియం %ు% మెగ్నీషియం వంటివి వారిని నష్టపోనివ్వకుండా నిరోధించబడతాయి. కాల్షియం %ు% మెగ్నీషియమ్ అనే ఈ రెండూ కూడా ఎముకలకు బలాన్ని %ు% దృఢత్వాన్ని అందజేస్తుంది. 7. జీర్ణశయా క్యాన్సర్ను ఆడుకుంటుంది :-ఆవగింజలు ఎక్కువ మొత్తంలో గ్లూకోసినోలట్స్ %ు% మైరోసినాస్ ఎంజైమ్లను కలిగి ఉంటుంది ఇవి గ్లూకోసినోలేట్లను ఐసోథియోసైనేట్స్లోకి విచ్ఛిన్నం చేస్తాయి. జీర్ణశయములో వాటిల్లే పెద్దప్రేగు క్యాన్సర్ను ఐసోథియోసైనేట్స్ నిరోధించగలదని ఒక పరిశోధనలో కనుగొనబడింది. ఈ ఐసోథియోసైనట్లు ఇప్పటికే ఉన్న క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని %ు% ఇటువంటి కణాల ఏర్పాటును పర్యవేక్షిస్తున్నట్లుగా కూడా నిరూపించబడ్డాయి. 8. వెన్నునొప్పిని తగ్గిస్తుంది :-మీరు వెన్నునొప్పి (లేదా) కండరాల నొప్పితో బాధపడుతున్నట్లయితే, ఆవాలను చప్పరించడం వల్ల మీకు వెంటనే ఉపశమనం కలిగించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. బిగుతుగా (లేదా) గాయముతో ఉన్న కండరాలను చికిత్స చేయడానికి మీరు ఈ ఆవగింజలను ఉపయోగించవచ్చు.

## అరటి వల్ల మీ జుట్టుకు చర్మానికి కలిగే సౌందర్య ప్రయోజనాలు !



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చాలామంది తమ రోజువారీ ఆహారంలో అరటిని తినడాన్ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అరటిలో ఉండే విటమిన్స్ %ు% మినరల్స్ అన్నీ కూడా మన శరీరానికి అవసరమైనవే ఉంటాయి. ఇది శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అరటి, మీ జీర్ణక్రియకు దోహదపడటమేకాక మీ చర్మాన్ని మరింతగా మెరుగు పరుస్తుంది. అరటి వల్ల మనకు కలిగే చాలారకాల ప్రయోజనాల గురించి మనందరికీ బాగా తెలుసు. మీరు అరటిని బాహ్యంగా ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు %ు% చర్మానికి కలిగే ప్రయోజనాలను గూర్చి తెలుసుకొని ఆశ్చర్యపోతారు ! అరటిలో విటమిన్-%ౠ% ఉన్న కారణంగా మీ చర్మాన్ని మరింత బాగా సంరక్షిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపించడం ద్వారా చర్మం యొక్క సాగే గుణాన్ని పెంపొందించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా, యూవీ కిరణాల దాటి నుంచి మీ చర్మం ప్రతిఘటించేలా చేయడంలో సహాయపడుతుంది, ముడతలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే హైడ్రేటింగ్ ఏజెంట్లు మీ మాదును తేమగా ఉంచడంలో సహాయపడటం వల్ల మీరు మరింత మృదువైన, ఒత్తయిన, ఆరోగ్యవంతమైన జుట్టును పొందుతారు. చర్మము %ు% జుట్టుకు సంబంధించి ఉన్న అనేక రకాల సమస్యలను పరిష్కరించడంలో అరటితో చేసే ప్యాక్లు బాగా పనిచేస్తాయి. ముఖ్యంగా ముడతలను, మొటిమలను నిరోధించడం %ు% జుట్టు చివర్లో పగుళ్ళు ఏర్పడటం వంటి అనేక ఇతరత్రా సమస్యలను పరిష్కరిస్తుంది. ప్రకాశవంతమైన చర్మం కోసం :- అరటితో చేసే ఫేస్ ప్యాక్ వల్ల డార్క్ స్పాట్స్, మచ్చలు తొలగిపోయేలా చేసి మీ చర్మాన్ని మరింత ప్రకాశించేలా చేస్తుంది. కావలసినవి :1 అరటిపండుఒక టీ స్పూన్ తేనెతయారీ విధానం :లి అరటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, గ్రైండర్లో వేసి బాగా మెత్తని పేస్ట్లాగ తయారు చేయాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూను తేనె జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన పేస్టును ముఖానికి అప్లైచేసి, 15 నిమిషాల పాటు బాగా ఆరేలా ఉంచనివ్వాలి. లి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో మీ ముఖాన్ని పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. లి మంచి ఫలితాలను పొందడానికి వారానికి ఒక్కసారైనా ఈ అరటి ఫేస్ మాస్కు ఉపయోగించాలి. మొటిమలను నిర్మూలించడానికి :-మీ ముఖంపై మొటిమలు %ు% మచ్చలు వేదిస్తున్నాయా ? ఎవరైతే మొటిమలు మరియు నల్లమచ్చల తో బాధపడుతున్నారు ఇప్పుడు చెప్పే చిట్కా మీకు బాగా సహాయపడుతుంది. కావలసినవి :1 అరటిపండు1 టీ స్పూన్ తేనె1 టీ స్పూను నిమ్మరసంతయారీ విధానం :లి అరటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, గ్రైండర్లో వేసి బాగా మెత్తని పేస్టులా తయారు చేయాలి. ఈ మిశ్రమానికి ఒక టేబుల్ స్పూను తేనెను %ు% నిమ్మరసాన్ని జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన పేస్టును ముఖానికి అప్లైచేసి, 30 నిమిషాల పాటు బాగా ఆరేలా ఉంచనివ్వాలి. లి ఆ తర్వాత చల్లని నీటితో మీ ముఖాన్ని పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. లి మంచి ఫలితాల కోసం ఈ ఫేస్ ప్యాక్ను వారానికి రెండుసార్లు ఉపయోగించండి. పొడిచర్మాన్ని నివారించడం కోసం :-మీ చర్మాన్ని హైడ్రేట్ ఇంకా ఉంచడంలో అరటి బాగా సహాయపడుతుంది. అరటిని క్రమం తప్పకుండా ఉపయోగించినట్లయితే మీరు మరింత మృదువైన, ఆరోగ్యవంతమైన చర్మాన్ని కలిగి ఉండేలా చేస్తుంది. కావలసినవి :1/2 అరటిపండు1 స్పూను ఓట్మీల్1 స్పూను తేనె1 స్పూను గుడ్డు పచ్చసొనలి ముందుగా అరటిని మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి, ఆ తర్వాత ఓట్మీల్ను శుభ్రం చేసుకొని మెత్తని పొడిలా తయారుచేసి, అరటి పేస్ట్తో బాగా కలపాలి. లి ఆ మిశ్రమానికి తేనెను %ు% గుడ్డు పచ్చసొనను జోడించి బాగా కలపాలి. లి ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి నేరుగా అప్లై చేసి పదిహేను నిమిషాల పాటు బాగా ఆరనివ్వాలి. లి ఆ తర్వాత చల్లని నీటితో మీ ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడిగా మార్చుకోవాలి. లి మెరుగైన ఫలితాల కోసం ఈ చిట్కాలను వారంలో రెండుసార్లు పాటించాలి. జుట్టు చివర్లలో పగుళ్లను నివారించడానికి :-అరటిపండు విటమిన్ - %ౠ%, జ, జు% లతో పాటు, ఇతర మినరల్స్ను కూడా కలిగి ఉంటాయి. ఇది మీ జుట్టును తేమగా ఉంచి మరింతగా బలపరచడంతో పాటు, మీ జుట్టు చివర్లలో ఏర్పడే పగుళ్ళను కూడా నివారించడంలో సహాయపడుతుంది. కావలసినవి :బాగా మగ్గిన అరటిపండు 12 టేబుల్ స్పూన్ల పెరుగు2 టేబుల్ స్పూన్ల రోజ్ వాటర్తయారీ విధానం :లి అరటి గుజ్జును చిక్కని పేస్ట్లా తయారుచేసుకొని దానికి పెరుగు %ు% రోజ్ వాటర్ను జోడించి బాగా కలపాలి. లి ఇలా తయారైన మిశ్రమాన్ని తల కి అప్లై చేసి, 1 గంటవరకు ఆరేలా ఉంచాలి. లి షవర్ క్యాప్తో మీ జుట్టును ఒక గంట పాటు బాగా ఆరేలా వదిలివేయాలి. లి చివరగా, మీరు రెగ్యులర్గా ఉపయోగించే షాంపూతో తలస్నానం చేయాలి. మంచి ఫలితాల కోసం ఈ చిట్కాను వారంలో రెండుసార్లు పాటించాలి. మృదువైన జుట్టు కోసం :-మీకు కావలసినవి :1-2 అరటిపండ్లు (బాగా ముగ్గినవి)2 టేబుల్ స్పూన్ల తేనెతయారీ విధానం :లి అరటి గుజ్జులా సేకరించి దానిని మెత్తని పేస్ట్లా తయారుచేసుకుని దానికి తేనెను జోడించాలి. లి ఈ రెండు పదార్థాలను బాగా కలిపి మెత్తని పేస్ట్లా తయారు చేసుకొని మీ తలకు అప్లై చేయండి. లి అలా 30 నిముషాల పాటు బాగా ఆరనిచ్చిన తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. లి వేగవంతమైన ఫలితాలను పొందడానికి వారంలో ఒకసారి ఈ అరటి హెయిర్ ప్యాక్ను తప్పక ఉపయోగించండి.

## ఫ్యాన్ వేసుకుని సేదతీరడం లేదా నిద్రించడం ఆరోగ్యానికి మంచిది కాదా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేడి తీవ్రత అధికంగా ఉండే ఉష్ణమండలాలలో నివసిస్తున్న మనకు రాత్రివేళల్లో నిద్రకోసం ఫ్యాన్ తప్పనిసరి, ముఖ్యంగా వేసవి కాలంలో. కానీ ఫ్యాన్ వేసుకొని నిద్రించడం ఆరోగ్యాన్ని సైతం ప్రభావితం చేయగలదని తెలుసా? పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా, మనుగడే కష్టమవుతున్న నేపధ్యంలో సేదతీరడానికి ఫ్యాన్ తప్పనిసరి అవుతున్న కాలాల్లో ఉన్నాము. చెట్టుగాలి అనేదే కనుమరుగవుతున్న ఈకాలంలో ఫ్యాన్ గాలులు కొంతలో కొంత ఊరటనిస్తున్నాయి, ఫ్యాన్ గాలి లేకపోయినా, తిరుగుతున్న సౌండ్ ఉంటే మాకు నిద్రొచ్చేస్తుంది అనేవారు కూడా మనలో అనేకం. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ తయారీ సంస్థలు, రోజుకోరకం మోడళ్లతో ఆఫర్లతో జనాలను ఆకర్షించే పథకాలతో ముందుకు దూసుకెళ్తున్నాయి. కానీ వీటికి అలవాటుపడటం కొత్తకొత్త సమస్యలను తెచ్చిపెడుతున్నాయి అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫ్యాన్స్ అనేవి బెడ్రూమ్ చల్లగా ఉంచుకునేందుకు సహాయపడటమే కాకుండా, తక్కువ ధరలో సౌకర్యవంతమైన పరిష్కారంగా ఉంటాయి. కానీ వెల్త్-ఆన్లైన్ నివేదికలు తెలిపిన వివరాల ప్రకారం, ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు మరిన్ని సమస్యలకు లోనయ్యే విధంగా ఫ్యాన్స్ కారకాలుగా మారుతున్నాయని, తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తున్నప్పటికీ అనేక ప్రతికూల ప్రభావాలకు ప్రధానకారణంగా ఫ్యాన్స్ ఉంటున్నాయని తేల్చింది. ఇక్కడ, రాత్రివేళల్లో మీగదిలో ఫ్యాన్ ఉండడం వలన కలిగే సానుకూల ప్రతికూల ప్రభావాలను పొందుపరచడం జరిగింది. అలర్జీ సమస్యలు: ఆస్తమా బాధితులకు ఇన్హేలర్ దగ్గరగా ఉండాలి: మీరు ఉబ్బసం మరియు జలుబు ఆధారిత జ్వరం వంటి అలెర్జీలకు గురైనట్లయితే, ఫ్యాన్ గాలి, మీశ్వాస మీద ప్రభావం చూపి, మీనిద్రకు మరింత ఆటంకంగా పరిణమించవచ్చు. వెబ్సైట్ తెలిపిన వివరాల ప్రకారం, "ఫ్యాన్ గాలి, మీగదిలో ఉండే పుప్పొడి, లేదా దుమ్ము వంటి వాటిని మీ శ్వాసనాళాలలోకి చేర్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. క్రమంగా అలర్జీ సమస్యలు ఉన్నవారు అధికంగా ప్రభావానికి గురవడం, లేదా సమస్యలు జఠిలం అవడం వంటివి సర్వసాధారణం. కావాలంటే ఒక్కసారి, మీ ఫ్యాన్ వైపు తీక్షణంగా పరిశీలించండి, కొన్ని ఫ్యాన్స్ పరిశీలించనవసరం లేదు కూడా, వాటి సాధారణ రంగును కోల్పోయి, దుమ్ముతో కూడిన కొత్తరంగుతో దర్శనమిస్తుంటాయి.

మీరు ఫ్యాన్ వేసిన ప్రతిసారి, ఆ దుమ్ము సంబంధిత అంశాలు ఏదో ఒకరూపంలో శ్వాసనాళాలలోకి చేరడం, లేదా ముతలు లేని ఆహారపదార్థాలపై దుమ్ము చేరడం వంటి వాటికి కారకులుగా మారుతాయి. పొడిగాలి కారణంగా చర్మసమస్యలు: గంటల తరబడి ఫ్యాన్ గాలికి అంకితమైపోయిన వారి చర్మంమీద కూడా ప్రభావాలను చూపగలదు. మొహం మీద తేమ ఆవిరైపోవడం, పొడిచర్మానికి లోనవడం వంటి సమస్యల కారణంగా మృతకణాలు, బ్లాక్-హెడ్స్, మొటిమల వంటి సమస్యలు, స్కిన్ బ్రేక్ సమస్యలు కూడా కలిగే అవకాశాలు ఉన్నాయి. "లోషన్లు మరియు మాయిశ్చరైజర్స్ ఈ సమస్యను నిరోధించడానికి కొంతమేర సహాయం చేయగలవు, కానీ మీ చర్మం తీవ్రంగా ప్రభావితం అయితే, జాగ్రత్తలు తీసుకోక తప్పదు. వీలైనంత వరకు, పొడిగాలికి ఎక్కువగా చర్మం ప్రభావితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవలసినదిగా వెబ్సైట్ సూచిస్తుంది. కళ్ళు తెరిచి నిద్రపోయే అలవాటు ఉన్న కొద్దిమందికి ఇది మరింత ప్రమాదకరం కావచ్చు కూడా. "ఒక స్థిరమైన వేగంతో వీచే గాలికి మీ కళ్ళు అధికంగా పొడిబారే అవకాశాలు ఉన్నాయి. ఇది చికాకుకు దారితీయవచ్చు. నిద్రపోతున్నసమయంలో కాంటాక్ట్ లెన్సులను ధరించే వారికి ఇది మరింత సమస్యాత్మకంగా ఉంటుంది. గురక, శ్వాససంబంధిత సమస్యలు, అలర్జీల కారణంగా నోరుతెరుచుకుని నిద్రపోయే వారు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఫ్యాన్ గాలి, గొంతును పొడిబారించడం కారణంగా, మరియు గొంతులో దుమ్ము కారకాలు చేరడం ద్వారా చిరునాలిక పడడం వంటి సమస్యలకు లోనవడం మనం తరచూ చూస్తుంటాం కూడా. వీరు నిద్రపోయే ముందు ఒక గ్లాసు నీరు పక్కన ఉంచుకోవడం మంచిదిగా సూచించబడినది. పొడి నోరు ఎంతటి తీవ్రమైన అసౌకర్యానికి దారితీస్తుందో, అనుభవించేవారికే తెలుస్తుంది. సైనస్ ఇరిటేషన్: స్థిరమైన గాలికి ఎక్కువగా ప్రభావితం అవడం కారణంగా శ్వాసనాళాలు మూసుకుని పోవడం, క్రమంగా తలనొప్పితో కూడిన సైనస్ సమస్యకు కూడా దారితీస్తుంటుంది. నిపుణులు చెప్తున్న వివరాల ప్రకారం "శరీరంలో పొడిబారిన సమస్యలు తీవ్రంగా ఉంటే, మీ సమస్యను భర్తీచేయడానికి అదనపు శ్లేష్మం ఉత్పత్తి చేయవలసిన అవసరం ఉంటుంది, క్రమంగా ఈ అధిక శ్లేష్మం శ్వాసనాళాలకు అడ్డుపడటం, సందిగ్ధత మరియు సైనస్ తలనొప్పికి కారణంకావచ్చు." గొంతు కండరాల సమస్యలు: స్థిరంగా వీచే పొడిగాలి, గొంతు కండరాలను కూడా దెబ్బతీయగలదు. సాంద్రీకృత లేదా స్థిరమైన చల్లని గాలులు కండరాలకు తీవ్రమైన అసౌకర్యం కలిగించడమే కాకుండా, నిస్తేజమైన అనుభూతికి లోనుచేయగలదు. మీకు ఎక్కువవేగంతో ఫ్యాన్ గాలిని ఆస్వాదించే అలవాట్లు ఉన్న ఎడల, ఆ అలవాటును మానుకోవలసినదిగా సూచించబడినది. అలాగని ఫ్యాన్ గాలిని పూర్తిగా దూరం చేయమని చెప్పడం లేదు, ప్రతి విషయంలోనూ ప్రతికూల అంశాలు ఎలా ఉంటాయో సానుకూల అంశాలు కూడా అలాగే ఉంటాయి. దేనికి కూడా పరిమితి అనేది ముఖ్యం.

తక్కువ శబ్దకాలుష్యం: ఫ్యాన్ వాడకం, ఇతరములైన శబ్దతీవ్రతలను తగ్గిస్తుంది. అనగా ఉపరితల శబ్దాలైన వాహనాల హారన్ సౌండ్స్, అలారం, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, రణగొణ ధ్వనుల నుండి ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా కొన్నిరకాల పక్షులు నిద్రాభంగం చేయగలిగిన తీవ్రమైన చెదుస్వరాలను కలిగి ఉంటాయి.

ఫ్యాన్ వాడకం ఆశబ్దాలను హరించి వేస్తుంది. ఫ్యాన్ అనేది, లో-బడ్జెట్ నాయిస్ రిడక్షన్ యంత్రంగా వెబ్సైట్ పేర్కొంది. అనగా తక్కువ ఖర్చుతో నాయిస్ తగ్గించే అవకాశాశీశ కల్పించే యంత్రం అని అర్థం. చెడు వాసనలు తగ్గిస్తుంది: ఒక్కోసారి కుళ్ళిపోయిన ఆహారపదార్థాలు, లేదా ఇతరములైన అజాగ్రత్తలు లేదా అలవాట్ల కారణంగా, గది దుర్వాసనల బారినపడడం సర్వసాధారణంగా ఉంటుంది. ఫ్యాన్ వాడకం, దుర్వాసనల తీవ్రతను తగ్గిస్తుంది.

## మహిళలూ జాగ్రత్త...



ఇంట్లో ఎవరికి ఏ చిన్న సమస్య వచ్చినా మహిళలు నానా హైరానపడిపోతారు. వారికి అన్ని రకాల సపర్యలు చేస్తారు. తిరిగి వారు కోలుకునే వరకు నిద్రాహారాలు మాని సేవలు చేస్తారు. రెప్పవాల్చకుండా కాపాడుకుంటారు. ఆ రోజుల్లో కంటిపై కునికే మర్చిపోతారు. ఇలా తమ వారి కోసం అన్నీ చేస్తూ తమ గురించి మాత్రం అస్సలు పట్టించుకోరు. తలనొప్పో, నడుము నొప్పో వస్తే ఏ జండుబామో, మెడికల్ షాపులో దొరికే మందు బిళ్ళో వేసుకుని మళ్ళీ పనుల్లో మునిగిపోతారు.

సమస్య ఎంత కాలం వున్నా ఆస్పత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకుందామనే ధ్యాసే వుండదు. ఇంట్లో వారు కూడా ఆమె ఆరోగ్యం గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ ఇప్పుడు పరిస్థితి అలా కాదు. ఎవరు మీ గురించి పట్టించుకోపోయినా మీరు మాత్రం మీ గురించి పట్టించుకొని తీరాల్సిందే. అలాగే కుటుంబం కూడా ఆమె ఆరోగ్యం విషయంలో బాధ్యత తీసుకోవాలి. ఈనెందుకు నీరసంగా కనిపిస్తుంది అనే స్పృహ భర్తకు వుండాలి. అమ్మ ఎందుకు డల్గా కనిపిస్తుంది అని పిల్లలు ఆలోచించాలి. ఇప్పుడు ప్రపంచాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేస్తుంది. మన దేశంలో కూడా దాని ప్రభావం కాస్త తీవ్రంగానే ఉంది. రాష్ట్రంలో కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. అందుకే మరింత జాగ్రత్తగా వుండాలని అధికారులు చెబుతున్నారు. ఎవ్వరినీ బయటకు రావొద్దని ఆదేశాలు జారీ చేశారు. మన దగ్గర ఇండ్లలో పని చేసేవారు, పారిశుద్ధ కార్మికులు, ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేసే నర్సుల్లో ఎక్కువమంది మహిళలే. వారికి పరిశుభ్రతపై సరైన అవగాహన లేదు. తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఆర్థిక స్తోమత కూడా లేదు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు, నర్సులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ఆ మహిళలకు ప్రభుత్వం నుండి అందాల్సిన నాణ్యమైన మాస్కులు, రక్షణ దుస్తులు అందుతున్నాయా లేదా అనేది పెద్ద ప్రశ్న. ఇంట్లో భర్తకూ, పిల్లలకు తప్పినా కొన్ని పనులు చేసుకోవడం మహిళలకు మాత్రం తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోకపోతే మీ కుటుంబానికి మీరు మిగలరని మహిళలు గుర్తుపెట్టుకోవాలి. నిత్యవసర వస్తులు తెచ్చుకునేందుకు కుటుంబానికి ఒకరికి అనుమతి ఇచ్చారు. ఆ పని కచ్చితంగా మహిళపైనే పడుతుంది. కాబట్టి మహిళలూ.. ప్రస్తుత అత్యవసర పరిస్థితుల్లో కచ్చితంగా స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంచే నిమ్మ, నారింజ, బొప్పాయి, టమాటా వంటి ఆహార పదార్థాలను తీసుకోండి. ఎప్పుడూ మీ కుటుంబం గురించే ఆలోచించే మీరు... ఇప్పుడైనా కుటుంబ సభ్యుల ఆరోగ్యంతో పాటు మిమ్మల్ని మీరు కూడా కాపాడుకోండి. మీ ఇంట్లో ఎవరికైనా జలుబు, దగ్గు, జ్వరం వస్తే గతంలో మాదిరిగా కంగారు పడి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా సపర్యలు చేయకండి. నా వాళ్ళే కదా ఏమీ కాదులే అని అశ్రద్ధ చేశారా ఆ వైరస్ మిమ్మల్ని కూడా వదలదు. మీకే అలాంటి లక్షణాలు కనిపిస్తే భయపడకుండా వెంటనే పరీక్షలు చేయించుకోండి. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## పిల్లలకు పాలు ఇచ్చేటప్పుడు ఈ తప్పులు మాత్రం చేయకండి..!!



బిడ్డ పుట్టాక బిడ్డతో పాటు గా తనను, తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బిడ్డను చూసుకునే క్రమంలో సరైన ఆహారం తీసుకోవాలి. అలాగే శిశువు సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలే శ్రీరామరక్ష. బ్యాక్టీరియా, వైరస్, క్రిములు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఒక సంజీవనిలా పనిచేస్తాయి. అమ్మపాలలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. శిశువుల్లో తలెత్తే అనేక రుగ్మతల నిర్మూలనకు అడ్డుగోడగా నిలుస్తాయి. అప్పుడే పుట్టిన శిశువుకు పాలు ఇచ్చేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి.

పాలు పట్టిన వెంటనే పడుకోబెడితే.. ఊపిరితిత్తుల్లోకి, ముక్కులోపలికి పాలు వెళ్లి డేంజర్ అయ్యే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ప్రతి తల్లికీ బిడ్డపై ప్రేమ , మమకారం ఎక్కువగానే ఉంటాయి. అయితే తల్లి అనారోగ్యంగా ఉన్నప్పుడు బిడ్డకు కాస్త దూరంగా ఉంచడం వలన ఇద్దరికీ మంచిదే ముఖ్యంగా మీ బిడ్డకు. మీకన్నా మీ బిడ్డలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి వాళ్ళను జాగ్రత్తగా చూసుకోవాలి. బిడ్డకు పాలు పట్టే తల్లి ప్రశాంతమైన మానసిక స్థితిలో ఉండడంతో పాటు శుభ్రత పాటించాలి.

పుట్టిన శిశువును ఆరు నెలల వరకు తల్లి పక్కన పడుకోబెట్టడం ఉత్తమం. దీని ద్వారా శిశువు ఆరోగ్యంగా ఉండడంతో పాటు తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుంది. అలాగే చేతులు శుభ్రంగా సబ్బుతో లేదా కొన్ని చేతులను శుభ్రం చేసుకునే కొన్ని రకాల క్రీములను అప్లై చేసుకుని బాగా క్లీన్ చేసుకుని బిడ్డను చేతులలోకి తీసుకుని బిడ్డకు పాలు పట్టించడం చేయాలి.

# సినిమా



## బ్రోమాంటిక్ స్టోరీతో వస్తున్న సంపూర్ణేష్ బాబు 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ, హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సంపూర్ణేష్ బాబు ఈసారి అన్నదమ్ముల అనుబంధాన్ని కథాంశంగా తీసుకుని "సోదరా" అనే ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీ బంసాల్, ఆరతి గుప్తా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా, చిత్రీకరణ పూర్తి చేసుకుని, పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటూ ఏప్రిల్ 11, 2025న వేసవి సీజన్‌లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. మన్ మోహన్ మేనంపల్లి దర్శకత్వంలో, క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చంద్ర చగంలా నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. దర్శకుడు మాట్లాడుతూ.. "అన్నదమ్ముల బంధం గురించి ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ఈ సినిమా ఆ బంధాన్ని అద్భుతంగా చూపిస్తుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు నాలుగు పాటలు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన పొందాయి. తెలుగు సినిమాల్లో సోదరుల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ చిత్రం రూపొందింది. ఈ వేసవిలో 'సోదరా' ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని నమ్ముతున్నాం," అని అన్నారు. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, "సంపూర్ణేష్ బాబు నుండి ప్రేక్షకులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు, ఆయనలోని కొత్త కోణాన్ని ఈ సినిమాలో చూస్తారు. ఈ చిత్రం విజయం సాధిస్తుందనే ఆశాభావం ఉంది," అని తెలిపారు. "సోదరా" ఈ వేసవిలో అన్నదమ్ముల బంధాన్ని ఆవిష్కరిస్తూ, ప్రేక్షకులకు ఎంటర్‌టైన్‌మెంట్‌తో కూడిన కొత్త అనుభవాన్ని అందించనుంది. ఏప్రిల్ 11న థియేటర్లలో ఈ చిత్రాన్ని ఆదరించాలని చిత్ర బృందం కోరుతోంది.




## రామ్ చరణ్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

## బర్త్ డే స్పెషల్ అప్‌డేట్ వచ్చేసింది!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం ఆర్సీ16 మూవీతో బిజీగా ఉన్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు కావడంతో ఆర్సీ16 సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇ?చ్చారు. చెర్రీ బర్త్ డే స్పెషల్‌గా ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు. గురువారం ఉదయం 9 గంటల 9 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు ట్విటర్ స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. దీంతో చెర్రీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా.. ఈ సినిమాను స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉంది.



## చిరంజీవి పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి అంటేనే హాస్యానికి, విజయానికి చిరునామా. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మామూలు సక్సెస్ అందుకోలేదు. ఎవరూ ఊహించనంతగా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాడు. ఈ సంతోషంలో వచ్చే ఏడాది సంక్రాంతికి వస్తున్నామని మాటిచ్చేశాడు. కాకపోతే ఈసారి వెంకీమామతో కాదు.. చిరంజీవితో! ఇందుకోసం వైజాగ్ వెళ్లి సినిమా కథ సిద్ధం చేసుకున్నాడు. గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు రేంజ్‌లో చిరంజీవిని చూస్తారని అభిమానులకు మాటిచ్చాడు. తాజాగా సోషల్ మీడియాలో ఈ సినిమా అప్‌డేట్ ఇచ్చాడు. 'కథ పూర్తయింది. చిరంజీవిగారికి ఫైనల్ స్క్రిప్ట్ చదివి వినిపించాను. నా కథలోని శంకర్ వరప్రసాద్ పాత్రను పరిచయం చేశాను. ఆయనకు చాలా బాగా నచ్చింది. ఇంకెందుకు లేటు.. త్వరలో ముహూర్తంతో చిరునవ్వుల పండగబొమ్మకు శ్రీకారం చుట్టేద్దాం' అని ఎక్స్(ట్విటర్)లో ట్వీట్ చేశాడు.

### చిరంజీవి ఒరిజినల్ పేరుతో..

షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ సినిమా నిర్మితం కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నాడు. ఇది చూసిన అభిమానులు ఉగాదికి ముందు ఎంత మంచి శుభవార్త చెప్పారు.. ఇంకో బ్లాక్‌బస్టర్ తథ్యం అని కామెంట్లు చేస్తున్నారు. ఇకపోతే చిరంజీవి అసలు పేరు శివశంకర వరప్రసాద్. ఇందులో శివ అనే పదాన్ని తీసేసి మిగతాది యథాతథంగా వాడేశారు. మెగాస్టార్ అసలు పేరును వాడేస్తున్న అనిల్ రావిపూడి సినిమాలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో తెలియాలంటే వచ్చే సంక్రాంతిదాకా ఆగాల్సిందే!



## డ్రాగన్ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సినిమాలో నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది. ఒప్పుడే ఓ కాస్టింగ్ డైరెక్టర్ యాడ్ కోసం తనను సంప్రదించాడని.. ఆ తర్వాత తొలిసారిగా కన్నడంలో ముగిల్‌పేటలో హీరోయిన్‌గా నటించే ఛాన్స్ వచ్చిందని పేర్కొంది. తనకు ఐదారు సంవత్సరాల వయసు ఉన్న సమయంలో వేదిక చయ్య చయ్య సాంగ్‌కి వేదికపై డ్యాన్స్ చేశానని.. తనకు ఆ సమయంలో కలిగిన ఆనందం ఇప్పటికీ గుర్తుంది అని వివరించింది. మాధురి దీక్షిత్, శ్రీదేవిని అనుకరించే దాన్ని అని చెప్పింది. డ్రాగన్ మూవీలో పల్లవి పాత్ర తనకు మంచి పాత్ర అవుతుందని అశ్వత్ (మారిముత్తు) చెప్పారని.. మొదట ఈ పాత్ర కీర్తి (అనుపమ పోషించిన పాత్ర) కోసం తనను సంప్రదించి కథ చెప్పారని.. ఆ తర్వాత నెల రోజుల వరకు తిరిగి ఏం సమాచారం ఇవ్వకపోవడంతో తాను ప్రాజెక్టులో పని చేసే అవకాశం రాదని భావించానని చెప్పింది.

# ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

విసవదలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్దే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

### కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగింది

తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు...ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయమంత్రి. హైదరాబాద్ మెట్రో, ఆదిలాబాద్ వెనుకబడిన ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప.. రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగొద్దు. దేశం కోసం ధర్మం కోసం అనే వాళ్ళు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మహాకుంభ మేళాకు కేంద్రం 2100 వంద కోట్లు ఇచ్చింది. వన్ ట్రిలియన్ ఎకానమీ 2030 వరకు ఎలా సాధిస్తారో చెప్పాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కొటేషన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. గత బడ్జెట్‌లో ఇంద్ర లెక్కలు 6లక్షలు అన్నారు.. ఈ సారి 1లక్షలు అంటున్నారు. కేంద్రంతో సఖ్యత అంటున్నారు..మరి ఏం సాధించారో చెప్పాలి. మా ప్రభుత్వం పోగానే ల్యాండ్ క్యూజర్లు కొన్నారని విమర్శలు చేశారు. అప్పటి ప్రభుత్వం



కొనుగోలు చేసిన కార్లను ఇప్పుడు సీఎం,మంత్రులు వినియోగిస్తున్నారని' అన్నారు.

తొలి సంతకం నేనే చేస్తా.. అవయవదానానికి ముందుకొచ్చిన కేటీఆర్

అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. అవయవదానం బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సభలో తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మనం లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధులం. మనం అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. మన నియోజకవర్గాల్లో కూడా అవయవదానం అంశంలో చైతన్యం తీసుకురావాలన్న కేటీఆర్.. ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆలోచన ఉన్న సభ్యులు ముందుకు వస్తే శాసన సభ ప్రాంగణంలోనే సంతకాల సేకరణ చేపడదామని స్పీకర్‌కు కేటీఆర్ సూచించారు. అందరి కంటే ముందు తానే సంతకం చేస్తానని సభలో కేటీఆర్ ప్రకటించారు. అవయవ దానం అనేది గొప్ప మానవీయ చర్య. ఇది మరింత మందికి జీవితాన్ని ప్రసాదిస్తుందని కేటీఆర్ అన్నారు.

ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు

అవయవదానం బిలుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

..ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారు. ఈ బిల్లు ద్వారా డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం కల్పించారు. దీంతో త్వరగా నిర్ధారణ చేసి, అవయవ దానం చేసే అవకాశం కలుగుతుంది. జీవన్ దాన్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 189 అవయవ మార్పిడులు మాత్రమే జరిగితే. బీఆర్ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 అవయవ మార్పిడులను జరిపాం. దేశంలో అత్యధిక అవయవదానాలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం. తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులు కూడా పొందింది. ఒకప్పుడు అవయవదానానికి అమెరికా, లండన్ వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ హయాంలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాసుపత్రుల్లో 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయి. అవయవమార్పిడి ఖరీదైన చికిత్స, పేదోళ్లు చేసుకోలేరు అనుకుంటారు, కానీ, కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవమార్పిడిలు చేశాం. 20 లక్షల ఖర్చయ్యేవి నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చేశాం. సంవత్సరం పాటు మందులు కూడా ఇచ్చాం. కుటుంబీకులు త్వరగా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది" అని హరీష్‌రావు వివరించారు.

# భూముల వేలాన్ని ఆపేయాలి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(బి)లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో మీరు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భవిష్యత్తు తరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు. ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది' అని గతంలో మీరు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య భరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో సహా సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖ పరిధిలోకి రానప్పటికీ చుట్టూ పచ్చని చెట్లతో, వైవిధ్యమైన జీవజాతులతో కూడిన ఈ భూమి నగరానికి ఊపిరులూదే ఒక ఆక్సిజన్ వనరుగా ఉంది. అలాంటి ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి, ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. ముఖ్యంగా ఈ భూమి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్లకు, వాటి ఆవాసాలకు ముప్పు



పొంచి ఉండటం ఆందోళనకరం. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 లోని షెడ్యూల్ %×ఎ% కింద భారతీయ నక్షత్ర తాబేళ్ళు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయి. ఈ చట్టం కింద ఆయా జీవజాతుల సంరక్షణతోపాటు, వాటి ఆవాసాలను కూడా సంరక్షించాలి. ఈ నక్షత్ర తాబేళ్ళు 2016 నుంచి %×ఖజు% (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) లో దుర్బలమైన జాబితాలో చేర్చబడి ఉన్నాయి. అంటే, ఇది అంతరించిపోతున్న వాటి జీవజాతిని సూచిస్తుంది. అంతేకాకుండా ఈ నక్షత్ర తాబేళ్ళు 2019 నుంచి అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరించిపోతున్న వృక్ష, జంతుజాలం – కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్ డేంజర్డ్ స్పీసిస్ ఆఫ్ వైల్డ్ ఫ్లోరా %ఛ% ఫానా) కన్వెన్షన్ యొక్క అపెండిక్స్–%×% లో కూడా చేర్చబడి ఉన్నాయి. అంటే ఆయా జీవజాతులకు అంతర్జాతీయ వాణిజ్యం నుంచి అత్యున్నత స్థాయిలో రక్షణ కూడా కల్పించబడి ఉంది. కాబట్టి, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 నిబంధనల ప్రకారం ఇప్పుడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల భూమిని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి. నగరంలో ఒకప్పుడు అడవులను, కొండలను తలపించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు పట్టణీకరణ కారణంగా ఒక కాంక్రీట్ అడవిలాగా మారిపోయి సహజసిద్ధమైన వాటి స్వరూపాన్ని కోల్పోయాయి. ఆయా ప్రాంతాలలో ఎక్కడా ఒక చెట్టును, పుట్టను, కొండను వదలకుండా మొత్తం కాంక్రీట్ నిర్మాణాలతో నింపేశారు. ఇవి చాలవన్నట్లు ఆర్థిక వనరుల పేరిట ఇప్పుడు పర్యావరణ వైవిధ్యంలో భాగమైన భూములను కూడా కాంక్రీట్ అడవులుగా మార్చడం స్థానికంగా నివసిస్తున్న ప్రజలు, ఆ భూమికి పక్కనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఇలా ఎవరికీ కూడా ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పచ్చదనం పూర్తిగా తగ్గిపోతోంది, ఖాళీ స్థలాలు అనేక కారణాలతో కనుమరుగవుతున్నాయి. నగరంలో ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నవి. భవిష్యత్తు తరాల కోసం కొంతైనా ఈ స్థలాలను రక్షించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. కావున, ప్రభుత్వ భూముల అమ్మకంపై గతంలో మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు కట్టుబడి ఉంటారని, సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తారని, ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాను' అంటూ చెప్పుకొచ్చారు.

### కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలు: కిషన్‌రెడ్డి

12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారికి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

హైదరాబాద్ : కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్యంనా.. రద్దయ్యే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఈ1ః వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత అగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్ట్రాటజిక్ వీక్షక్యూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామీ విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నారు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఈ?1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.

### నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చారు. చర్లపల్లి జైలు నుంచి ఫంక్షన్ హాల్ కు వచ్చి.. మళ్లీ జైలుకు పోయా. నా కుటుంబ సభ్యులను అసభ్యంగా తిట్టినా భరించా. సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా. దేవుడు అన్ని చూస్తుంటాడంటూ సహనంతో ఎదురు చూశా. అంతేకానీ.. బీఆర్ఎస్ హయాంలో నన్ను జైల్లో చిత్రహింసలకు గురిచేశారు కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు. నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే.. కేసీఆర్ కుటుంబంలో ఏం జరిగాలో అది జరిగింది. నా మీద కక్ష చూపిన వారిని ఆ దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు. నేను నిజంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఉంటే ఇవాళ కేటీఆర్ అసెంబ్లీలో కూర్చొని ఇలా మాట్లాడేవారు కాదు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం నాకు అధికారం ఇచ్చారు. కక్షలు తీర్చుకోవడానికి కాదు. ఎవరిపై కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది" అని సీఎం రేవంత్ అన్నారు.

### తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

-మొదటిపేజీ తరువాయి

రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ అయితే, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై రాహుల్ గాంధీ తన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.63 లక్షల కోట్లు అప్పులు చేసిందని అన్నారు. అప్పులు చేయడంలో మాత్రమే తెలంగాణ రైజింగ్ కనిపిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ చేసిన లక్షల కోట్ల విధ్వంసం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ దారిలోనే నడవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వలేదంటూ అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కుటుంబ పార్టీలు మాత్రమే బీజేపీని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం 11 శాతానికి తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.


### పడకేసిన రియల్ ఎస్టేట్

హైదరాబాద్ : మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగింపు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికి తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుందగా.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.ఐ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఎం లేదు మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు అక్బరుద్దీన్ ఓవైసీ

### కేసుల ఉచ్చులో మాజీలు

-మొదటిపేజీ తరువాయి

2024 ఫిబ్రవరి లో ఆయనపై కోటగిరి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహేల్‌పై బంజారాహిల్స్ పోలీస్



స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహేల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఆర్మూర్‌కి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా ఉద్దెమర్రిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఏం చేసినా నడుస్తుందిలే అన్నట్లు కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పోయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లెయింట్లలో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.